APTEL/RNI/2025/65981

POLITICAL NEWS9 (PN9TV)

NVR tv — ప్రతి మాట జనం కోసం — NAMA BORADCASTING PVT. LTD.

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

BHARAT TELUGU TV — N99 TV తెలుగు న్యూస్

సంపుటి : 04 సంచిక : 263 సోమవారం 28 జులై 2025 సంపాదకులు : నామ వినోద్ పేజీలు 10 వెల 5 రూ | పబ్లిషర్స్ : హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, గుంటూరు, విశాఖపట్నం , విజయవాడ, కర్నూల్,

## చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో రైతు మృతి

### .పవన్ కళ్యాణ్ స్పందన




## గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అస్వస్థత..

### .హరీశ్‌రావు ఆగ్రహం, సీఎంపై విమర్శలు



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం..

### సీఎం రమేష్ వ్యాఖ్యలపై బండి సంజయ్ క్లారిటీ



## రాష్ట్రానికి పెట్టుబడులు, బ్రాండ్ ఏపీ ప్రమోషన్ పై మంత్రి లోకేశ్ సింగపూర్ పర్యటన



ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సింగపూర్ చేరుకున్నారు. ఆయనకు స్థానిక తెలుగు ప్రజలు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుతో కలిసి ఇవాళ్టి నుంచి ఐదు రోజుల పాటు సింగపూర్ లో వేర్వేరు కార్యక్రమాలకు మంత్రి లోకేశ్ హాజరు కానున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, బ్రాండ్ ఏపీ ప్రమోషన్ పై మంత్రి లోకేశ్ సింగపూర్ పర్యటన కొనసాగనుంది. ఈ

# ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా

## ఆయుధాలు సత్తా చాటాయి: ప్రధాని మోదీ

**నిన్న తమిళనాడులో పర్యటించిన ప్రధాని మోదీ**

**పలు ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని**

**భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల గూళ్లను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయన్న మోదీ**



ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. తమిళనాడులోని తుత్తుకుడిలో నిన్న పలు ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇప్పుడు భారత ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మిషన్ మాన్యుఫ్యాక్చరింగ్'పై గట్టి దృష్టి పెట్టిందని అన్నారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'లో మేక్ ఇన్ ఇండియా శక్తిని ప్రజలు ప్రత్యక్షంగా చూశారని ఆయన అన్నారు. భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయని వివరించారు. ఇప్పటికీ భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే నాయకులను రాత్రంతా నిద్రపోనివ్వకుండా చేస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఏపీకి మరో భారీ పరిశ్రమ..

## ప్రభుత్వం అనుమతులు జారీ

**కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూఏపీ స్టీల్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.**

అమరావతి: కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో మొదటిదశ, రూ.16350 కోట్లతో రెండో దశ పనులు చేపట్టే ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదించింది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలిస్తూ, ప్యాకేజీని విస్తరిస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్, నీటి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన చర్యలకి ఆమోదించింది. సున్నపురాళ్ల పల్లె పరిధిలో ఎకరా రూ. 5 లక్షల చొప్పున 1100 ఎకరాల భూములని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. జనవరి 2026 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు




## మోదీతో ఏం జరిగిందో ఆయనే చెప్పాలి..

# ధన్‌ఖడ్ రాజీనామాపై ఖర్గే



రైతులకు అనుకూలంగా మాట్లాడినందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియదని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు. బెంగళూరు: ఆరోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖణష్టుఅఎష్టుతీ%) రాజీనామా చేసినప్పటికీ ఆయన రాజీనామాకు కారణాలపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కూ మధ్య అంశమని అన్నారు. అసలైన కారణం ఏమిటనే దానిపై తనకు సమాచారం లేదని చెప్పారు.రైతులకు అనుకూలంగా మాట్లాడినందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియవని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు.రాజ్యసభ ఛైర్మన్‌గా జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన హయాంలో ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, కీలక అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలకు తరచు అనుమతి నిరాకరించేవారని ఖర్గే వ్యాఖ్యానించారు. రైతులు, పేదలు, అంతర్జాతీయ అంశాలు, విదేశాంగ విధానం వంటి పలు అంశాలపై ఏరోజూ రాజ్యసభ ఛైర్మన్‌గా ఆయన తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. దళిత మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాలపై అకృత్యాలు, హిందూ-ముస్లిం ఘర్షణల ఘటనలు వంటి అంశాలపై నోటీసులు ఇచ్చి ప్రస్తావించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా తమకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు. ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారనేది ఆయనకు, మోదీకి మధ్య అంశమని, ఆ కారణం ఏమిటనేది చెప్పాల్సింది కూడా ఆయనేనని అన్నారు.

# గురుకుల విద్యార్థులపై నిర్లక్ష్యం ఎందుకు? కవిత ఆగ్రహం



# తమిళనాడు సీఎం స్టాలిన్

## నివాసానికి బాంబు బెదిరింపు



**ఈ ఉదయం పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్**

**సీఎం నివాసంలో బాంబు పెట్టామన్న అజ్ఞాత వ్యక్తి**

**భారీ ఎత్తున తనిఖీలు చేసిన పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్**

**ఏమీ లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం**

**బెదిరింపు కాల్ పై దర్యాప్తు**

# గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అస్వస్థత.. హరీశ్‌రావు ఆగ్రహం, సీఎంపై విమర్శలు

నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) నేత హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించి, ఈ ఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. సాంబార్‌లో పురుగులు ఉన్నాయని విద్యార్థినులు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. “మాపై కోపం ఉంటే జైల్లో పెట్టండి, కానీ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. మెనూ ప్రకారం ఆహారం సరఫరా చేయడం లేదని, ఈ ఘటనలు పదేపదే సంభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కలుషిత ఆహార సమస్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ, అధికారులు ఆ మాటలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలకు సమయం కేటాయించే సీఎం, విద్యార్థుల సమస్యలపై చర్చించడానికి సమయం కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించాలని, అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ జరపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మానవ హక్కుల కమిషన్ మరియు హైకోర్టు ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకుల పాఠశాలల్లో నాణ్యత తగ్గడం వల్ల విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన విద్యార్థుల ఆరోగ్యంతో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ ఘటన రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తింది. రాజకీయ విమర్శలను పక్కనపెట్టి, విద్యార్థుల శ్రేయస్సును ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఈ సంఘటన తర్వాత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాబోయే రోజుల్లో ఆసక్తికరంగా ఉండనుంది.

# గురుకుల విద్యార్థులపై నిర్లక్ష్యం ఎందుకు? కవిత ఆగ్రహం

తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని %మీాజ% కవిత తీవ్రంగా విమర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉయ్యాలవాడ గురుకుల స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ కారణంగా 150 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనను ఆమె తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలకు నిదర్శనమని, ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపకపోవడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గురుకుల పాఠశాలల్లో ఆహార నాణ్యత పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయని %మీాజ% కవిత పేర్కొన్నారు. ఉయ్యాలవాడ గురుకుల స్కూల్‌లో జరిగిన ఈ ఘటన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు పదే పదే జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందని ఆమె విమర్శించారు. విద్యార్థులకు సురక్షితమైన ఆహారం, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపాలని ఆమె కోరారు.

ఈ ఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని %మీాజ% కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులను ఉపేక్షించవద్దని ఆమె హెచ్చరించారు. గురుకుల పాఠశాలల్లో ఆహార సరఫరా, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె ఒత్తిడి చేశారు.

ఈ సంఘటన గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను మరోసారి తెరపైకి తెచ్చింది. %మీాజ% కవిత ప్రభుత్వానికి సూచించిన చర్యలు అమలైతే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, గురుకుల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సమాజంలోని వివిధ వర్గాలు కోరుతున్నాయి. %మీాజ% కవిత లేవనెత్తిన ఈ అంశం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం.. సీఎం రమేష్ వ్యాఖ్యలపై బండి సంజయ్ క్లారిటీ


తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్(%ధీుఖఅఇఱ ూఱఅయఱఎ%), బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ మధ్య వివాదం రచ్చగా మారింది. బీఆర్‌ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని, దాన్ని నడపడం ఆ పార్టీకి సాధ్యం కావడం లేదని కేంద్ర మంత్రి విమర్శించారు. అవినీతికి కొమ్ముకాయడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువల్ని పక్కనపెట్టి కుటుంబ ఆస్తిగా పార్టీని నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.బీఆర్‌ఎస్ అంటే బిడ్డా, అల్లుడు, కొడుకు, అయ్య పార్టీ అని బండి సంజయ్ అభివర్ణించారు. అంతేకాదు, కేటీఆర్?కు సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ సీఎం రమేష్ సాయంతోనే వచ్చిందన్నారు. కేసీఆర్ మొదట కొడుకుకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం గురించి సీఎం రమేష్ చెప్పిన విషయాలు నిజమని, కానీ బీజేపీ అలాంటి విలీనాన్ని ఒప్పుకోదని స్పష్టం చేశారుఊరుకోమని హెచ్చరిక..కేటీఆర్ ఢిల్లీలో తన ఇంటికి వచ్చి, కవిత విషయంలో విచారణ ఆపాలని, బీఆర్‌ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామని చెప్పారని ఆరోపించారు. బండి సంజయ్, కేటీఆర్‌ను ఉద్దేశించి, ఆయన భాషను మార్చుకోవాలని, పోలీసులను అవమానించడం, బీజేపీ నేతలపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. వీటిపై కరీంనగర్‌లో చర్చకు రావాలని సవాల్ చేశారు.

కేటీఆర్ చర్చకు సిద్ధమాఈ క్రమంలో వేదిక తాను ఏర్పాటు చేస్తానని, తేదీని కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. ఈ వివాదంలో ఎవరి వాదనలు నిజమో తేల్చేందుకు బహిరంగ చర్చకు రావాలని బండి సంజయ్ కోరారు. సీఎం రమేష్‌ను తాను తీసుకొస్తానని, కేటీఆర్ రావడానికి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారాయి. ఇవి ఎక్కడికి మలుపు తిప్పుతాయో చూడాలి మరి.

# మిస్సైల్ మాన్

## భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను మననం చేసుకున్నారు....

### -వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గా పనిచేసిన ఆయన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారని గుర్తు చేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో సాంకేతికత పరంగా కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. 2015 జూలై 27 న, షిల్లాంగ్‌లోనీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐ ఐ ఎం) లో ఉపన్యసిస్తున్న సమయంలో కలాం గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన గుర్తుకు చేసుకున్నారు.

# చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో రైతు మృతి... పవన్ కళ్యాణ్ స్పందన

ఆంధ్రప్రదేశ్‌లో జనావాసాల్లో ఏనుగుల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏనుగులు సంచరించే మార్గాలపై పర్యవేక్షణ ఉంచాలని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో మరో రైతు మరణించిన ఘటన తర్వాత, ఆయన ఈ సమస్యను తీవ్రంగా పరిగణించారు. చిత్తూరు జిల్లాలోని కొత్తూరు గ్రామంలో రామకృష్ణ రాజు అనే రైతు పొలంలోకి వెళ్లినప్పుడు ఏనుగుల దాడిలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే అటవీశాఖ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. గత మూడు నెలలుగా సుమారు 15 ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలో సంచరిస్తూ వ్యవసాయ భూములను ధ్వంసం చేస్తోందని అధికారులు వెల్లడించారు. అటవీశాఖ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఈ ఏనుగులు మానవ జీవితాలకు, పంటలకు ముప్పుగా మారాయని తెలిపారు. 2011 నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడుల్లో సుమారు 25 మంది మరణించినట్లు అటవీ అధికారులు వివరించారు.ఈ నేపథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏనుగుల గుంపులు సంచరించే మార్గాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఆయా ప్రాంతాల్లోని రైతులకు ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు. మరణించిన రైతు కుటుంబానికి అటవీశాఖ, జిల్లా యంత్రాంగం తరపున సానుభూతిని తెలియజేసి, నష్టపరిహారం అందించాలని సూచించారు.

గతంలో, పవన్ కళ్యాణ్ ఏనుగుల దాడులను నివారించడానికి ఏఐ ఆధారిత ట్రాకింగ్ మరియు అధునాతన హెచ్చరిక వ్యవస్థలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటకలో విజయవంతమైన ఏఐ ఆధారిత ఏనుగుల ట్రాకింగ్ కార్యక్రమాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలని సూచించారు. ఇప్పటికే కర్ణాటక నుంచి 4 కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. ఈ ఏనుగులకు శిక్షణనిచ్చి, సమస్యాత్మక ప్రాంతాల్లో మోహరింపజేయనున్నారు. అంతేకాకుండా, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఏనుగులు ఆకర్షించే అరటి, చెరకు వంటి పంటలకు బదులుగా తక్కువ ఆకర్షణీయమైన మినుములు, పప్పుధాన్యాలు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సలహా ఇవ్వాలని ఆయన అన్నారు.

# వైద్య సేవకు మించిన సేవ లేదు

### -ఎమ్మెల్యే మేఘారెడ్డి






పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో సమాజంలో వైద్య సేవలు ఎంతో గొప్పవని ఆపత్కాలంలో వైద్య సేవలు అందించే వైద్యులు భగవంతునితో సమానమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో పాతబస్టాండ్ ఎదురుగా వైద్యుడు వివేక్ నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోలివర్, ఎండోస్కోపీ, వైద్యశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ వైద్యశాలలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. వైద్యాన్ని వ్యాపారంగా మార్చకూడదని బాధితులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్లచందర్, పట్టణ పట్టణ ప్రముక వైద్యులు పగిడాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

### -ఎమ్మెల్యే మేఘారెడ్డి

పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో నిరుద్యోగ యువత ప్రభుత్వ పరమైన ఉద్యోగ కల్పన పై దృష్టి సారి స్తూనే స్వయం ఉపాధి రంగంలో రాణించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ వెనకాల బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ ఏర్పాటు చేసుకున్న మేకప్ స్టూడియో, స్టోర్ రూంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు.ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. నివాసం లోపల, బయట అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాల్లోని భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. బాంబు డిటెక్షన్, డిస్పోజల్ బృందాలు సుమారు గంటన్నర పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి.సుదీర్ఘ తనిఖీల అనంతరం, ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదు. ఇది కేవలం నకిలీ బెదిరింపు కాల్ అని అధికారులు నిర్ధారించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఈ తప్పుడు బెదిరింపు కాల్ వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్ చేసిన ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసానికి మాత్రమే కాకుండా, ఇటీవల తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ నివాసానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపు కాల్ వచ్చిందని పోలీసులు వెల్లడించారు. అది కూడా తప్పుడు కాల్ అని తేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులపై కథనం రాసినందుకు పొలిటికల్ పవర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు.






పొలిటికల్ పవర్ పీఎన్ 9 టీవీ ఎడిటర్ డెస్క్ హైదరాబాద్. ! సంగారెడ్డి జిల్లా చిట్కుల్ గ్రామం హై స్కూల్ పరిస్థితి పై కథనానికి స్పందించిన ఎంఈఓ మరియు మున్సిపల్ అధికారులు ఈరోజు ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ వార్డు కార్యదర్శి సిబ్బందిని పంపించి పాఠశాల ఆవరణముని శుభ్రం చేయించి పాఠశాలలో నిలిచిన వర్షపు నీటిని బయటికి పంపించడం జరిగింది. దీనికి పాఠశాలలోని విద్యార్థులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు ఇలాంటి కథనాలు రాసినందుకు పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషిచేసిన వైయస్సార్ సిపి ఉమ్మడి మెదక్ జిల్లా రాష్ట్ర నాయకులు దప్పు రాజుతో ఫోన్లో మాట్లాడిన ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్ పటాన్చెరువు స్కూలు విషయాలపై మాట్లాడి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని చెప్పడం కోసమెరుపు పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక ఎప్పుడు కూడా ప్రజల పక్షమే ఇలాంటి కథనాలు నిరంతరం రాస్తూనే ఉంటుందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుంది అని ప్రజలకు తెలియజేస్తున్నాము



## తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

పొలిటికల్ పవర్ %ఊ% ఎన్ వి ఆర్ టీవీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో యర్ర నాగరాజు రెడ్డి. ! ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోని అధికారులు అభివృద్ధికి నోచుకోని చిట్కుల్ గ్రామ హై స్కూల్ ప్రాంగణం, ప్రశ్నించిన వైయస్సార్సీపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు దప్పు రాజు... సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో గల హైస్కూల్లో రెండు రోజులుగా కురుస్తున్న వానలో పాఠశాలను సందర్శించిన వైఎస్ఆర్సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు దప్పు రాజు మాట్లాడుతూ రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వానలు నేపథ్యంలో హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా బురద మయంగా మారి విద్యార్థులను ఇబ్బందిగా మారిందని గతంలో కూడా విద్యార్థులు చదువుకోవడానికి గదులు లేక ఎంతో ఇబ్బంది పడ్డ విషయాలను ఎంఈఓ కి తెలియచేస్తే స్థానిక గూడెం మహిపాల్ రెడ్డి . స్పందించి అదనపు గదులు నిర్మించడం జరిగిందనీ గుర్తుచేస్తూ విద్యార్థులు వర్షం పడితే వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను గమనించి పాఠశాల ఆవరణలో సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని దప్పు రాజు ఒక ప్రకటనలో ప్రభుత్వ అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేశారు కొసమెరుపు ఏంటంటే హైదరాబాద్ మహా నగరానికి కోతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే ఎక్కడో అడివిలో మారుమూల గ్రామాల్లో ఉండే పాఠశాలల పరిస్థితి ఏంటి ఎంతకాలం ఈ పరిస్థితి ఎప్పుడు ఇది మారేది ఎన్నటికీ తరతరాలు మారిన తలరాతలు మారవు అన్నట్లుంది పేదవాడి పరిస్థితి ఇది ఇలాగే కొనసాగుతుందా వేల కోట్లు విద్యావ్యవస్థకు ప్రతి సంవత్సరం కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో కోకొల్లలు కనీస సౌకర్యాలు లేనివి

# నాకెంతో ఆత్మీయ అనుబంధం ఉన్న వ్యక్తి జక్కంపూడి కృష్ణమూర్తిలిమంత్రి తుమ్మల



పొలిటికల్ పవర్ %ఊ%. పీఎన్ 9 టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో బత్తుల గోపాలరావు తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన జిల్లా నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి, వారి సతీమణి జక్కంపూడి ప్రేమలత మరణించి ఈనాటికీ సంవత్సరం అవుతుంది.

ఈ సందర్భంగా గ్రామంలో ఆయన కుమారుడు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హాజరై వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నాకెంతో ఆత్మీయ అనుబంధం ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది కృష్ణమూర్తి అని, ప్రతి రాజకీయ సందర్భంలో కూడా ఎప్పుడు ఏ మార్పు వచ్చినా నాకు పదవులు ఉన్న లేకున్నా నాతోటి తిరిగిన వ్యక్తి అలాగే ఎన్నో అవమానాలు భరించి ఎంతోమంది ఆయనను అవహేళన చేసిన అవేమీ పట్టించుకోకుండా నాతోపాటు ఉంటూ నాకంటూ ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక కృష్ణమూర్తి అని అన్నారు. అలాగే ఈ ఊరి కోసం ఈ ఊరి అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి కృష్ణమూర్తి, ప్రతి రాజకీయ సందర్భంలో ఎన్నో మార్పులు వచ్చిన ప్రజల కోసం ప్రజాహితం కోసం వారికి చేయవలసిన అభివృద్ధి కోసమే రాజకీయ నిర్ణయాలు చేశాం తప్ప మా సొంత నిర్ణయాలు ఏనాడు చేయలేదని సందర్భంగా తెలియజేశారు.

అనాడు పూజ్యులు నందమూరి తారక రామారావు నుంచి అలాగే నారా చంద్రబాబు నాయుడు మరియు కెసిఆర్ అలాగే ఈనాడు రేవంత్ రెడ్డి ద్వారా ప్రభుత్వాల ద్వారా ఈ జిల్లాకు ఈ రాష్ట్రానికి ఈ రైతాంగానికి అభివృద్ధి చేయాలనే ఉద్దేశం మీదనే ఈ పదవుల్లో ఉన్నానని తప్ప మీ ముందు మీరు తెచ్చా గౌరవం ముందు ఈ యొక్క పదవులు నాకు ముఖ్యం కాదని వారన్నారు. ఈనాడు సీతారాం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు వచ్చి రైతన్న పాదాలు తడిచాయంటే నాకు ఈ జన్మకు ఇంతకన్నా నాకు ఇంకేమి కావాలని వారన్నారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టారాగమయి దయానంద్ మాట్లాడుతూ.. జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, వారి సతీమణి జక్కంపూడి ప్రేమలత లేరు అనే పదాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని వారు ఆరోగ్యం బాగా లేదని తెలుసుకుని వారి స్వగ్రామాలకు వెళ్లి పరామర్శించడానికి నేను వచ్చినప్పుడు నేను మొదటిసారిగా గెలిచామని భయంగా ఉంది అని వారితో అన్నాను అయినా కానీ ఆయన మాకే ధైర్యం చెప్పిన మహోన్నమైతే వ్యక్తి ధైర్యశాలి అలాంటి వ్యక్తి గ్రామంలో ఉన్నందుకు గ్రామ ప్రజలు ఆయనకు రుణపడి ఉన్నారని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు సమన్వయంతో సురక్షిత ప్రాంతములకు,పునరావాస కేంద్రాలకు తరలించాలి... యం యస్ చిన్ని టి ఆర్ యస్ (డి)జిల్లా అధ్యక్షులు



పొలిటికల్ పవర్,యన్ 99టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో పి.రవికిరణ్. 26జూలై,ఖమ్మంబీఖమ్మం నగరంలోని మున్నేరునది ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలను అప్రమత్తంగా ఉండాలని గతంలో మాదిరిగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ అధికారులు సమన్వయంతో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పునరావాస కేంద్రాలకు తరలించిఅన్ని సౌకర్యాలు,అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆదుకోవాలని గతంలో మున్నేరు వరద కారణంగా నష్టపోయిన లోతట్టు ప్రాంత ప్రజలను ప్రభుత్వఅధికారులు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు ప్రజలు ఆర్థికంగా,ఇండ్లు కోల్పోయారు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగింది ఇంకా ఇప్పటి వరకు వారికి ఇండ్లు కానీ ఇండ్ల స్థలాలు సమకూర్చలేదు గత ప్రభుత్వ తప్పిదాలు జరగకుండా ఈనాటి ప్రభుత్వం మరియు అధికారులు తగినచర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాలని కోరారు.

# సచివాలయం సిబ్బంది సేవలు సంతృప్తి కరంలిమఠం పంచాయతీ సర్పంచి బిజెపి జిల్లా అధ్యక్షురాలు శాంత కుమార్



పొలిటికల్ పవర్ %ఊ% పీఎన్ 9టీవీ అల్లూరి సీతారామరాజు జిల్లా బ్యూరో పి ఎల్ మూర్తి అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని మఠం పంచాయతీ సచివాలయం సిబ్బంది సేవలు సంతృప్తి గా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు,శనివారం మఠం పంచాయతీ నుంచి వివిధ ప్రాంతాలకు బదిలీ అయినా సచివాలయం సిబ్బందికీ మఠం పంచాయతీ కార్యదర్శి శివ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ 2019 నుంచి 2025 వరకు మఠం పంచాయతీ లో ఒక కుటుంబం ల కలిసి పని చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధిదారులకు సక్రమంగా అందించేందుకు సచివాలయం సిబ్బంది విశేషంగా కృషి చేసారని అన్నారు, వారి సేవలను మఠం పంచాయతీ ప్రజలు ఎప్పుడు గుర్తు పెట్టుకుంటారని తెలిపారు,బదిలీ అయినా ప్రాంతంలో కూడ అక్కడ ప్రజలకు అన్ని విధాలుగా సహకరించాలని సూచించారు, ఈ సందర్భంగా బదిలీ అయినా సచివాలయం సిబ్బంది పూజారి సత్యవతి, రామ్ కుమార్, పూజారి హరీష్, మోహిని, శైలజ, కవితనీ స్థానిక వార్డు సభ్యులు, కూటమి నాయకులతో కలిసి సన్మానించి వీడ్కోలు పలికారు,అనంతరం నూతనంగా మఠం పంచాయతీ కీ వచ్చిన సచివాలయం సిబ్బంది కీ పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు, మఠం పంచాయతీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తూ, సమస్య లు పరిష్కరించేలా పని చెయ్యాలని నూతన సిబ్బందికి సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ నాయకులు కొర్ర ఆనంద్ రావు, టీడీపీ నాయకులు తమర్భ భీమ్ బాబు,వార్డు సభ్యులు మఠం సింహ చలం నాయుడు, పిసా కమిటీ సభ్యులు వంతల ఈశ్వర్, అల్లంగి నారాయణ,మఠం రామ్ బాబు నాయుడు, వీఆర్పీ అల్లంగి బాలయ్య,మఠం సచివాలయం సిబ్బంది ఉమా రాణి, కిషోర్ కుమార్ రాజు,దివ్య, సుందర్ రావు, ఎఫ్రైమ్, మనీషా,సూరిబాబు, పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టు నేత సూరంపల్లి గోపాల్ చారికి ఘన సన్మానం

## శాలువాతో ఘనంగా సన్మానించిన పెద్దమందడి జర్నలిస్టులు



పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన, సీనియర్ జర్నలిస్ట్ సూరంపల్లి గోపాల్ చారికి పెద్దమందడి ప్రెస్ క్లబ్ తరపున ఘన సన్మానం చేశారు. ఈ మేరకు జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయనను పెద్దమందడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం.ఈశ్వర్ అధ్యక్షతన మండల కేంద్రంలో జర్నలిస్టులు ఆయనకు శాలువాలు కప్పి మిఠాయి తినిపించి శుభాభినందనలు తెలిపారు. అనంతరం ఎస్.గోపాల్ చారి మాట్లాడుతూ... మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులతో స్థల పరిశీలన చేయించాడని, త్వరలోనే మండల జర్నలిస్టులమంతా ఐక్యంగా వెళ్లి మరోసారి ఎమ్మెల్యేను సంప్రదించి స్థలంతో పాటు భవన నిర్మాణానికి కృషి చేద్దామని అన్నారు. జర్నలిస్టులకు మండల కేంద్రంలో కాకుండా వనపర్తి జిల్లా కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇచ్చేలా ఎమ్మెల్యేను ఒప్పించి స్థలాలు సాధించే కార్యాచరణను ఐక్యంగా చేపడతామని పిలుపునిచ్చారు. తనకు జిల్లా ఉపాధ్యక్ష పదవి వచ్చిన సందర్భంగా సహచర జర్నలిస్టులు ఘన సన్మానం చేసి అభినందనలు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జిఎం.శ్రీనివాస్ యాదవ్, వి.చంద్రశేఖర్ రెడ్డి, కె.వెంకట్ గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, గోపాల్, జి.నాగరాజు, ఎస్.అశోక్ కుమార్, బండి రాజు, బాజ శేఖర్, ఎన్.కృష్ణ యాదవ్, ఎస్.మన్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.సత్య రెడ్డి మనవరాలు డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న

## డాక్టర్.జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

.

పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో పెద్దమందడి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఐ.సత్య రెడ్డి మనవరాలు డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. వనపర్తి పట్టణం తిరుమల హిల్స్ లో పెద్దమందడి మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఐ.సత్యరెడ్డి మనవరాలు డోలారోహణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. జిల్లెల.చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారిని చిన్నా రెడ్డి అక్షింతలు వేసి దీవించారు.

ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, నందిమల్ల సందీప్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజమా...! నీ దారెటు?

## బజారున పడుతున్న నాలుగో స్తంభం ప్రతిష్టలిజర్నలిస్ట్ కావాలనుకునే వారికి కనీస విద్యార్హత లేకపోవడం దురదృష్టకరం

నిరక్షరాస్యులైనా, వ్రేలి ముద్ర పరిజ్ఞానమైనా టార్గెట్లు పూర్తి చేస్తే చాలు
రిపోర్టర్ ఉద్యోగం క్షణాల్లో వచ్చేస్తుంది
ఇది పలు యాజమాన్యాల తీరు
ఫలితంగా ప్రజల్లో జర్నలిజం అంటేనే నవ్వుల పాలవుతున్న వైనం
ఈ పరిస్థితుల్లో కనీస విద్యార్హత నిర్దేశించి అటువంటి వారికే అక్రిడేషన్లు మంజూరు చేసేలా జీవో జారీ చేయాలి







'పొలిటికల్ పవర్ ఎన్ 99టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో పి రవి కిరణ్ సమాజాభివృద్ధికి బాటలు వేసే మీడియా విలువలు రాను రాను మరింత దిగజారిపోతున్నాయి. గౌరవప్రదమైన వృత్తిగా, సమాజాన్ని ప్రభావితం చేసే జర్నలిజం దారెటు అనేది అర్థం కావడం లేదు. జర్నలిస్ట్ కావాలి అనుకునే వారికి కనీస విద్యార్హత నిర్దేశించకపోవడం, టార్గెట్లు పూర్తి చేస్తే సక్సెస్ ఫుల్ జర్నలిస్ట్ గా యాజమాన్యాలు రెడ్ కార్పెట్ వేయటం సమాజానికి మూల స్తంభంగా పిలువబడే మీడియా పరువు ప్రజల్లో నవ్వుల పాలవుతోంది.

సమాజాభివృద్ధిలో ప్రధానంగా నాలుగు స్తంభాలను నిర్ణయించారు. మొదటిది శాసనమండలి, రెండవది కార్యనిర్వహక, మూడవది న్యాయవ్యవస్థ, నాలుగవది మీడియా గా పేర్కొనడం జరిగింది. సమాజానికి మూల స్తంభం (ఫోర్త్ ఎస్టేట్) అని కూడా మీడియాను అభివర్ణిస్తారు. మొదటి మూడు వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోయినప్పటికీ వాటిని సక్రమమైన మార్గంలో నడిపించే వ్యవస్థగా మీడియాను మూలస్తంభంగా అభివర్ణించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న మీడియా వ్యవస్థ జర్నలిజం నేడు ప్రక్క దారి పడుతోంది. పట్టింది. మూల స్తంభం పటిష్టంగా ఉండి మిగిలిన వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన నాలుగో స్తంభం కునారిల్లుతోంది. దీనికి అనేక కారణాలు లేకపోలేదు. ప్రధానంగా జర్నలిస్టు కావాలి అనుకునే వారికి ఒక విద్యార్హత లేకపోవడం ఒక కారణమైతే, రాజకీయం అనే చట్రం క్రింద మీడియా స్వేచ్ఛ బందీ కావటం మరో కారణం. పోలీస్ రికార్డుల్లో కేసులు నమోదయి ఉన్నవారిని సైతం జర్నలిస్టుగా పలు యాజమాన్యాలు ఉద్యోగాలు ఇవ్వటం ఫలితంగా మీడియా పరువు బజారున పడటం ఇది ఒక కారణంగా చెప్పవచ్చు. నేను జర్నలిస్ట్ కావాలి విద్యార్హత ఏమిటి?ఇక ఎవరైనా వచ్చి నేను జర్నలిస్టు కావాలి. విద్యార్హత ఏమిటి అని అడిగితే సమాధానం దొరకదు. ఎందుకంటే జర్నలిస్టు కావాలి అనుకునే వారికి ప్రభుత్వం కానీ, మీడియా యాజమాన్యాలు కానీ కనీస విద్యార్హతను ఇంతవరకు నిర్దేశించలేదు. దీని వలన ఓనమాలు రాని వారికి, టెన్త్ ఫెయిల్ అయిన వారికి సైతం పలు మీడియా యాజమాన్యాలు అందిన కాడికి పుచ్చుకొని ఐడి కార్డులు ఇచ్చేసి సమాజం మీదకు పంపుతున్నాయి. ఇదే అదునుగా చేసుకుని వార్త అంటే తెలియని వారు, అక్షరం ముక్క రాయటం రానివారు సామాజిక స్పృహ మచ్చుకైనా లేని వారు సైతం బెదిరించటం, ఎజెండాగా చేసుకుని జర్నలిస్టుగా రాణిస్తున్నారు. జర్నలిజం పరువును బజారున పడేస్తున్నారు. ఇప్పటికే పడేశారు. గౌరవమైన వృత్తిగా సమాజానికి మూలస్తంభంగా పిలువబడే మీడియా వీరి అరాచకాలు దాటికి కృంగిపోతోంది. బయటకు వెళ్తే చాలు జేబులో ఉన్న ఐడీ కార్డు చూపించి, సామాన్యులు మొదలుకొని వ్యాపారుల వరకు బెదిరించటం, స్వీయ లబ్ది పొందటం పరమావధిగా మారుతుంది. ఇదంతా యాజమాన్యాలకు తెలియదా అంటే పొరపాటే. వారు అడిగినటువంటి సంవత్సరం చందాలు, ప్రకటనలు చేస్తే మీ ఇష్టం అన్న చందంగా స్వేచ్ఛ ను ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. పత్రికా స్వేచ్ఛ స్థానంలో బెదిరించే స్వేచ్ఛ చేరిందని చెప్పటంలో ఏ సందేహం లేదు. అడిగినన్ని డబ్బులు చెల్లిస్తే సన్మానాలు చేసి మరి కేసులు ఉన్నవారి కి సైతం రిపోర్టర్ గా ఐడి కార్డు , అక్రిడిటేషన్ సైతం ఇచ్చేస్తూ, స్వలాభాన్ని పొందుతున్నారు. దీనిని క్యాష్ చేసుకుంటూ బడ్డీ కొట్లు, మాంసం, చేపల మార్కెట్లు, ఇతర స్టాల్స్, రేషన్ మిల్లులు, నూనె దుకాణాలు వద్ద ఆయా కార్డులు చూపుతూ, బెదిరింపులకు తెరలేపుతున్న దుస్థితి నెలకొంది. అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి వార్తలు ప్రచురించి వాటి పరిష్కారానికి మార్గం చూపితే ఎవరూ కాదనరు. కానీ ఐడీ కార్డు చూపి బ్లాక్ మెయిలింగ్ కు దిగటం వృత్తిని నవ్వుల పాలు చేయడంతో పాటు మిగిలిన జర్నలిస్టులకు కూడా ఆ మరకలను అంటించిన వారవుతున్నారు. దీనిని చూసి జర్నలిస్టులు అందరూ ఇంతే ఉంటారు అనుకుంటా అంటూ సామాన్యులు ముక్కున వేలేసుకునే పరిస్థితి కనిపిస్తోంది. దీని ప్రభావం మిగిలిన జర్నలిస్టులపై కూడా పడటం నిజంగా బాధాకరం.

"కనీస విద్యార్హత ఉంటేనే అక్రిడేషన్ ఈ నిబంధన తెస్తేనే కొంతైనా మార్పు.!స్లీపర్ ఉద్యోగానికి సైతం ఏడవ తరగతి లేదా పదో తరగతి విద్యార్హతను నిర్దేశిస్తున్నారు. కానీ పవిత్రమైన వృత్తిగా భావించే సమాజాన్ని ప్రభావితం చేస్తూ, అనేక సమస్యల పరిష్కారానికి నాంది పలికే జర్నలిస్టు ఉద్యోగానికి విద్యార్హత నిర్దేశించలేదు. ఇకనైనా ప్రభుత్వాలు దృష్టి సారించాలి. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉంటూ, ఈ శాఖలో అనేక విప్లవాత్మక మార్పులు సమూలంగా తీసుకువస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇదే కోణంలో మండల స్థాయి విలేఖరికి కనీస విద్యార్హత ఇంటర్మీడియట్, జిల్లా స్థాయి విలేఖరికి డిగ్రీ నిర్దేశిస్తూ జీవో తీసుకురావాలి. అలా విద్యార్హత ఉంటేనే అక్రిడేషన్ ఇచ్చేలా నిబంధన రూపొందించాలి. ఈ నిబంధన పాటించకుండా కనీస విద్యార్హతలు లేని వారికి ఐడి కార్డ్ జారీ చేసే మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. దీనివలన సమాజంలో జర్నలిజానికి విలువ పెరగటంతో పాటు స్క్రాప్ బ్యాచ్ కొంతైనా తగ్గే అవకాశం ఉంటుంది.

## భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పాఠశాలలు ఇలా నేలమట్టమవుతున్నాయి.




పొలిటికల్ పవర్ పీఎన్ 9 టీవీ ఎడిటర్ డెస్క్ విశ్లేషణాత్మక కథనం! కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ నాయకులు వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించినప్పుడు మాత్రమే పాఠశాలలు బాగుపడతాయి అనేది ఒక విశ్లేషణాత్మక వివరణ. కేంద్రం ప్రభుత్వంలోని బిజెపి సర్కా రు రాజస్థాన్లోని బిజెపి సర్కారు రెండు కలిసి చేసిన భయంకరమైన పని ఈ పని కారణం ఎవరు పాలించే పాలకుల లేక ఓటు వేసిన పేదల ఎవరు కారణం రాజస్థాన్ రాష్ట్రంలోని జులావర్ జిల్లా పిప్పిలోడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల స్లాబు కూలి ఏడుగురు పిల్లలు దుర్మరణం చెందారు అలాగే 30 మంది వరకు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు దీని కారణం ఎవరు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వమా రాజస్థాన్లో ఉన్న బిజెపి ప్రభుత్వం మూడో ఆర్థిక శక్తిగా ఉన్న భారతదేశంలో బావి భారత పౌరులు పిల్లలకు అందవలసిన కనీస విద్యా హక్కు చట్టం కూడా సరిగ్గా పనిచేయని పరిస్థితిలో ఉంది దీని కారణం ఎవరు అలాగే దేశం మొత్తం మీద దాదాపు ఆరు లక్షల పాఠశాలలను మూసివేయడం జరిగిందని ఒక ఎన్జీవో సంస్థ తన అధ్యయనంలో భయంకరమైన నిజాలను బయట పెట్టడం జరిగింది. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలు అనేవి కనుమరుగవుతాయని ఒక లెక్క చెబుతోంది డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలి అలా ఉంటేనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సేవ చేస్తాయని చెప్పే మోడీ దీనికి ఏం సమాధానం చెబుతారు ఎవరు సమాధానం చెబుతారు అర్థం కాని పరిస్థితి పసిపిల్లల ప్రాణాలను ఇలా హరిస్తున్న ప్రభుత్వాలను రాష్ట్రపతి బర్తరఫ్ చేసి మళ్లీ కొత్త ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆపసోపాలు పడుతున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ఇలా చేయటానికి కారణం ప్రజలే ప్రజలు ఎప్పుడైతే తమ ఓటును అమ్ముకోకుండా నిజాయితీగా తమకు పని చేసే వాళ్లకు వేస్తారు ఆరోజు మాత్రమే ఇదంతా మారుతుంది ప్రజలు ఎప్పుడైతే రాజకీయ నాయకులు వచ్చినప్పుడు డబ్బులు తీసుకొని వారికి ఓట్లు వేస్తారు వాళ్ళు ఎప్పుడూ ప్రజలకు పని చేయరు. ఎందుకు చేయరు అంటే వారు సంపాదించారు వారు ప్రజలకు ఇచ్చిన ?10 తో ఓటేపించుకొని లక్ష రూపాయలు తీసుకోవాలి కాబట్టి ఇలాంటివన్నీ ఇలాగే జరుగుతా ఉంటాయి. దీని కారణం దీన్ని హ్యూమన్ రైట్స్ కమిషన్ హెచ్ఆర్సీ కేసును సమోసాగా తీసుకొని విచారించి బాధితులకు కఠిన శిక్షలు విధించి ఉద్యోగంలో ఉన్న వారిని కూడా రిమూవ్ చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు భారతదేశ రాజ్యాంగంలో భారత దేశ పౌరులు పిల్లలకు ప్రాథమిక హక్కుగా ఉన్న విద్యను బోధించే పాఠశాలలు మరుగుదొడ్లు సరైన సౌకర్యాలు లేక పాఠశాలలు ఇలా అర్ధాంతరంగా కూలిపోవడం వాటి కింద నలిగి చనిపోవడం పిల్లలకు నిత్యం భారతదేశంలో ఏదో ఒక మూలన ఈ విధంగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి నిత్య కృత్యంగా మారింది ఈ భారత దేశంలో

## రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే ) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ రద్దు చేసినట్లు తెలియజేసిన పార్టీ అధ్యక్షుడు రాందాస్ అథవలె



పొలిటికల్ పవర్ ఎన్ 99టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో పి రవి కిరణ్ హైదరాబాద్, తెలంగాణ - 26 జూలై 2025 - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ఈరోజు తన తెలంగాణ రాష్ట్ర కమిటీని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. గౌరవనీయ కేంద్ర మంత్రి మరియు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (అథవాలే) జాతీయ అధ్యక్షుడు శ్రీ రాందాస్ అథవాలే ప్రత్యక్ష ఆదేశాల మేరకు ఈ నిర్ణయాత్మక చర్య తీసుకోబడింది.ఈ వ్యూహాత్మక అడుగు పార్టీ క్రియాత్మక చట్రాన్ని ప్రాథమికంగా పునరుజ్జీవింపజేయడానికి మరియు తెలంగాణలో దాని పరిధి మరియు సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయడానికి రూపొందించబడింది. ప్రజల విభిన్న అవసరాలను సమర్థవంతంగా తీర్చడానికి మరియు ఈ ప్రాంతం అంతటా పార్టీ ప్రధాన ఎజెండాను తీవ్రంగా ముందుకు తీసుకెళ్లడానికి డైనమిక్ మరియు అత్యంత ప్రతిస్పందనాత్మక రాష్ట్ర నాయకత్వాన్ని పెంపొందించడం యొక్క కీలకమైన ప్రాముఖ్యతను జాతీయ అధ్యక్షుడు నొక్కి చెప్పారు.తెలంగాణ కోసం కొత్త రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీని అత్యంత ప్రాధాన్యతతో ఏర్పాటు చేస్తారు. ఈ ముఖ్యమైన కొత్త కమిటీ యొక్క విస్తృతమైన ఎంపిక మరియు కఠినమైన స్థాపన ప్రక్రియను పార్టీ సీనియర్ మరియు అత్యంత గౌరవనీయమైన నాయకులతో కూడిన గౌరవనీయ ప్యానెల్ పూర్తిగా పర్యవేక్షిస్తుంది మరియు నిర్ణయిస్తుంది: శ్రీ పేరం శివ నాగేశ్వర గౌడ్, శ్రీ బైగల్ నాగేశ్వర రావు, శ్రీ కొంపెల్లి ప్రభు దాస్ మరియు శ్రీ గోపి డేట్. వారి అసమానమైన సమిష్టి అనుభవం, నిరూపితమైన అంకితభావం మరియు లోతైన నిబద్ధత పారదర్శక, న్యాయమైన మరియు అత్యంత సమర్థవంతమైన ఎంపిక ప్రక్రియను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి, దీని ఫలితంగా చివరికి బలమైన, అంకితభావం మరియు దార్శనిక నాయకత్వ బృందం ఏర్పడుతుంది.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్. పి.ఐ) తెలంగాణ పౌరులకు సేవ చేయడానికి మరియు వారి సర్వతోముఖాభివృద్ధి మరియు సమగ్ర పురోగతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి తన అచంచలమైన నిబద్ధతలో స్థిరంగా ఉంది. కొత్త రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటుతో క్రియాశీల భాగస్వామ్యం, తీవ్రమైన అట్టడుగు వర్గాల సమీకరణ మరియు అసాధారణమైన ప్రభావవంతమైన పాలన యొక్క కొత్త శకానికి నాంది పలకాలని పార్టీ ఆసక్తిగా ఉంది.

పొలిటికల్ పవర్ సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం 28 - జులై - 2025

# హైదరాబాద్‌లో స్పెర్మ్ ట్రాఫికింగ్ రాకెట్ భగ్నం.. డాక్టర్ నమ్రత సహా ఏడుగురు అరెస్టు...

## రంగారెడ్డి జూలై 27 పొలిటికల్ పవర్ న్యూస్ కే.బీ రాజు.

హైదరాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌లో జరిగిన అక్రమ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి, సంచలన విషయాలను వెలికితీశారు, సెంటర్ నిర్వాహకురాలైన డాక్టర్ నమ్రతతో పాటు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లు, మరో నలుగురు సిబ్బందిని అరెస్టు చేశారు. అక్రమ సరోగసీ స్పెర్మ్ ట్రాఫికింగ్‌కు సంబంధించిన ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా ఆందోళన కలిగించడమే కాకుండా, ఫెర్టిలిటీ సెంటర్ల నియంత్రణపై ప్రశ్నలను లేవనెత్తింది.

తనిఖీల సందర్భంగా, సెంటర్‌లో స్పెర్మ్ సేకరణ అక్రమంగా జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ స్పెర్మ్‌ను అహ్మదాబాద్‌లోని ఒక ఫెర్టిలిటీ సెంటర్‌కు రవాణా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. స్పెర్మ్ డోనర్లకు రూ. 1,000 నుంచి రూ. 4,000 వరకు చెల్లించి, అనైతిక పద్ధతులతో సేకరణ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ కార్యకలాపాలు భారతీయ వైద్య పరిశోధన మండలి నిబంధనలను ఉల్లంఘిస్తూ, అవసరమైన లైసెన్స్‌లు లేకుండా జరిగినట్లు తెలిసింది. స్వాధీనం చేసుకున్న 16 స్పెర్మ్ శాంపిల్స్‌ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి అప్పగించి, వాటి చట్టబద్ధతను పరీక్షిస్తున్నారు.




అదనంగా, ఈ సెంటర్ గుజరాత్, మధ్యప్రదేశ్‌లలోని ఇతర సంస్థలతో కలిసి పనిచేస్తూ, ఇండియన్ స్పెర్మ్ టెక్ అనే సంస్థ ద్వారా అక్రమ రవాణా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సంస్థ అధికారిక అనుమతులు లేకుండా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఫెర్టిలిటీ సెంటర్లలో నైతికత చట్టపరమైన పరిమితులపై తీవ్ర చర్చకు దారితీసింది. పోలీసులు ఈ కేసును లోతుగా విచారిస్తున్నారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ సరోగసీ నిబంధనల ఉల్లంఘనలపై దృష్టి సారించారు. ఈ రాకెట్‌లో ఇతర సంస్థలు లేదా వ్యక్తుల పాత్ర ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సంఘటన హైదరాబాద్‌లోని ఫెర్టిలిటీ సెంటర్ల నిర్వహణపై కఠిన నిబంధనల అవసరాన్ని హైలైట్ చేస్తోంది, ఇలాంటి అక్రమాలను నిరోధించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మంచిర్యాలలో ఎంఎఫ్ఐఎన్ ఆర్థిక సాక్షరత కార్యక్రమం..






పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టివి తెలంగాణ స్టేట్ బ్యూరో కుశనపెల్లి సతీష్. పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టీవీ
మంచిర్యాల భారతీయ రిజర్వ్ బ్యాంక్ ద్వారా గుర్తింపు పొందిన స్వీయ నియంత్రణ సంస్థ ఎస్ ఆర్ ఓ అయిన మైక్రోఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ నెట్‌వర్క్, మైక్రోఫైనాన్స్ అవగాహనా కార్యక్రమం కింద మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆర్థిక సాక్షరత కార్యక్రమాన్ని నిర్వహించింది. గ్రామీణ, వెనుకబడిన సమాజాలలో ఆర్థిక అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ సందర్భంగా ప్రధాన అంశాలు గురించి, ఆర్థిక సంస్థల రకాల గురించి అవగాహన కల్పించారు. ఆర్.బి.ఐ నియంత్రిత, రాష్ట్ర స్థాయిలో నమోదైన, అనధికారిక రుణదాతల మధ్య తేడాలు, అధికారిక సంస్థల నుండి రుణం తీసుకోవడం వలన కలిగే లాభాలు, మైక్రోఫైనాన్స్ అవగాహన, ఆర్బీఐ మార్గదర్శకాలు, బాధ్యతాయుత రుణ ప్రవర్తన, క్రెడిట్ స్కోర్ ఆరోగ్యం, సమయానికి చెల్లింపులు చేయడం ద్వారా మంచి క్రెడిట్ హిస్టరీ పెంపు, మోసాల నివారణ, గురించి వివరించారు. సైబర్ భద్రత సూచనలుకృష్ణమూర్తి (ఇన్‌స్పెక్టర్, సైబర్ క్రైమ్ సెల్) ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఫిషింగ్, నకిలీ కేవైసీ కాల్స్, యూపీఐ మోసాల గురించి హెచ్చరిస్తూ, ఈ సూచనలు ఇచ్చారు.. ఓటీపీలు, పాస్‌వర్డ్ ఎప్పుడూ ఎవరితో పంచుకోవద్దు. గుర్తు లేని లింకులు క్లిక్ చేయవద్దు.
బ్యాంకు కాల్స్ నిజమైనవేనా అని ధృవీకరించుకోండి.. ఆర్థిక మోసాలు, స్కాములను గుర్తించడం, నివారించడం, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, సైబర్ మోసాలు జరిగినప్పుడు సంబంధిత వెబ్సైట్ లేదా 1930కు ఫోన్ చేసి నివేదించాలని తెలిపారు.. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ విభాగాల అధికారులు మాట్లాడుతూ... అన్ని ఎం ఎఫ్ ఐ ఎన్ సభ్య సంస్థలు ఆర్బీఐ నియంత్రితవేబీ రుణగ్రాహకులు తమ హక్కులు తెలుసుకుని, బాధ్యతాయుత రుణ ప్రవర్తన పాటించాలి.. అనధికారిక రుణదాతల నుండి దూరంగా ఉండాలిబీ తప్పుడు రుణ మాఫీ ప్రచారాలపై నమ్మకంగా ఉండకూడదు.. కేవైసీ పత్రాలు రక్షించుకోవడం చాలా ముఖ్యం, మోసాలు నివారించడానికి ఎవరికీ వివరాలు పంచకూడదు.. ఇతరుల కోసం మీ పేరుతో రుణం తీసుకోవడం ప్రమాదకరంబీ ఇది క్రెడిట్ స్కోర్, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. వక్తలు రుణ చెల్లింపుల ఆలస్యాన్ని ప్రోత్సహించే తప్పుడు ప్రచారాలు మోసపూరితమైనవని హెచ్చరించారు. ఆర్బీఐ 2023 డిసెంబర్ 11న విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఇలాంటి ప్రవర్తనను స్థానిక అధికారులకు నివేదించాలి. ఈ కార్యక్రమంలో పి ఎం కమలేష్ ఉపాధ్యక్షుడు (ఎం ఎఫ్ ఐ ఎన్), తిరుపతి (ఎల్ డి ఎం), నవీన్ (సౌత్ ఇండియా ఇన్వెస్ట్), రాజు (సతిన్ క్రెడిట్ కేర్) జిల్లాలోని అన్ని మైక్రోఫైనాన్స్ సంస్థలు పాల్గొనడం జరిగింది.

# సగరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి

పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో సగరుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సగరుల జిల్లా కమిటీ ఎన్నికలలో నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ తో పాటు కమిటీ సభ్యులను వారు పుష్పగుచ్చాలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గం లో సగరులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగా గోవర్ధను సాగర్ నీ, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్ ని, పలువురు కౌన్సిలర్లను, నాయకులకు సముచిత స్థానాలు కల్పించి గౌరవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సగరులకు గౌరవం దక్కిందని, అలాగే నేడు తిరిగి ఆ గౌరవం సగరులందరూ పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. గడిచిన పదేళ్ల టిఆర్ఎస్ కాలంలో సగరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో అన్ని కులాలకు సంబంధించిన ఇబ్బందులను నేరుగా చూశారని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగనన ప్రాతిపదికన సగరులకు దక్కాల్సిన అన్ని రకాల పదవులు దక్కుతాయని ఆయన అన్నారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలోని సగరుల సమస్యలను తాను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు వనపర్తి మినీ ట్యాంక్ బండ్




నల్లచెరువు కట్టపై సగరుడి విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాల అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు.



# సహించేది లేదు సస్పెండ్ తప్పదు. సమన్వయ వైద్యంతో ఆరోగ్యం క్షేమం. ప్రజా ప్రభుత్వంలో విద్య కు పెద్ద పీట

## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలో పెద్దపీట వేయడం జరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ బిసి వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ కావడం దురదృష్టకరమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి కళాశాల ను సందర్శించి అక్కడ పరిసరాలను సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... సుమారు 68 మంది విద్యార్థులకు అందించాలని సూచించడంతో వైద్యులు మరియు జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి సూపరింటెంట్ సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడం వల్ల విద్యార్థులు త్వరగా కోలుకోవడం జరిగిందని వారి సేవలను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమయం దొరికినప్పుడు గురుకులాలను తనిఖీ చేస్తానని వంట



అస్వస్థత కావడం జరిగిందని ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఇక్కడ ఉన్నత అధికారులను ఆదేశించడం జరిగిందని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు ఏజెన్సీ లపై ప్రత్యేక నిఘాను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను, మెస్ చార్జీలను పెంచి అండగా నిలిచిందని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల సందీప్, పెద్దమందడి మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గట్టు రాజు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏవో

పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక ప్రతినిధి





ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 28 2025:స్థానిక మండల వ్యవసాయ అధికారి నరసింహారావు ఆదివారం మండలంలోని ఎరువుల దుకాణాలు,గోడౌన్‌లను తనిఖీ చేశారు. ట్రేడర్ తదితర సంస్థల వద్ద యూరియా నిల్వలను పరిశీలించారు. గోడౌన్ లో ఉన్నటువంటి స్టాక్ ను, స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు, పి ఓ ఎస్ మిషన్ నిల్వలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం యూరియా అమ్మాలని, ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డు నిర్వహించాలని, స్టాక్ వివరాలను స్టాక్ రిజిస్టర్ లో ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని, రైతులకు రసీదును తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. వ్యాపారస్తులు నియమనిబంధనలకు లోబడి వ్యాపారము నిర్వహించుకోవాలని, ఎరువులు దాచి ఉంచిన, అధికధరలకు విక్రయించినా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ దాడులు నిరంతరము కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ. నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారి బి. భాగ్యలహరి, స్పెషల్ బ్రాంచ్ పిసి పి. రమేష్ మరియు ఆర్. అప్పారావు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మాజీ సర్పంచ్ వరలక్ష్మి కుమారులు. అశోక్ రెడ్డి. ప్రేమ్ కుమార్ రెడ్డి.

.

పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 27 జులై 2025 పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం తెలుగు నందమోని కురుమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక మాజీ సర్పంచ్ వరలక్ష్మీ కుమారులు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ప్రగడ సంతాపం తెలిపారు వారితో పాటు స్థానిక సర్పంచ్ మాజీ వరలక్ష్మి కుమారుడు ప్రేమ్ కుమార్ రెడ్డి. కొౖరపాటి సుదర్శన్. ఏక్ నిరంజన్. జానయ్య. రాజశేఖర్. ప్రవీణ్ రెడ్డి. రాజ గౌడు. తెలుగు నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# చేయూత పెన్షన్ దారులను ద్రోహం చేస్తే రేవంత్ ప్రభుత్వానికి పాపం తాకుతుంది.

## –కొమ్ము చెన్నకేశవులు మాదిగ

పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగుల రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అన్నారు. కొత్తకోట మండలం మిరాశిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్ మరియు అనుబంధ సంఘాల సమీక్షా సమావేశం ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన్ లో మొగులన్న మాదిగ, రాములు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా నాయకులు మాట్లాడుతూ... పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి, ప్రతి పక్షానికి అవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని అన్నారు. అధికార కాంగ్రెస్ పక్షం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం లేదని, ప్రతిపక్షం పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని అడుగడం లేదని అన్నారు. ఇలాంటి సందర్భంలో యాభై లక్షల మందిగా ఉన్న వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులు మరియు ఇతర పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. ఈ పోరాటం ఉధృత రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో పాటు నిస్సహాయక స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాపం తాకుతుందని అన్నారు. దాని ఫలితం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని అన్నారు. చేయూత పెన్షన్ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 30 వ తేదీన పర్యటన వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల వనపర్తి జిల్లా సన్నాహక సభను నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ రాబోతున్నారని అన్నారు. కనుక జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని గ్రామాల నుండి పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు మాదిగ, అశోక్ మాదిగ పరశురాం శివ మాదిగ మన్యం మాదిగ చిన్న మొగులయ్య నత్తి ఎల్లన్న రమేష్ అబ్దుల్లా శివయ్య వృద్ధులు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.



# సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీగా తరలి వెళ్లిన సగర సోదరులు

## ం పెద్దమందడి మండల సగర సంఘం అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ సాగర్



పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరోవనపర్తి జిల్లా 27జులై 2025 సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పెద్దమందడి మండల అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెల్టూర్ గ్రామ సగర సోదరులు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో నూతన కమిటీ ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దమందడి మండల సగర సంఘం అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామం నుండి సగర సోదరులు భారీగా వెళ్లడం జరిగిందని తెలిపారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ సాగర్, దిండు బాలస్వామి, కొత్త బాలస్వామి, వివేకానంద సాగర్, నాగరాజు, డి. బాలస్వామి, పూజ రామచంద్రయ్య, ప్రేమ్ సాగర్, శివానంద, పూజారి కేశవులు, అన్నెల బాలసాగర్, ధర్మేందర్, కొత్త నాగరాజు, ఏ. నాగరాజు, మిల్లర్ రాజు, ఏ. దస్తగిరి, బంగారి శ్రీను, వెంకటేష్, ఏ, వెంకటయ్య సగర సంగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి ఫెర్టిలీటీ సెంటర్‌లో సంచలన విషయాలు వెల్లడించిన డీసీపీ సాధన రష్మీ పెరుమాల్..



శేరిలింగంపల్లి జులై 27 పొలిటికల్ పవర్ న్యూస్. సరోగసీ పేరిట చైల్డ్ ట్రాఫికింగ్ పాల్పడుతున్న సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బాగోతం గుట్టు రట్టుఅయ్యింది. ఢిల్లీకి చెందిన మహిళ బిడ్డను కొనుగోలు చేసి రాజస్థాన్ కు చెందిన దంపతులకు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహకులు విక్రయించిన ట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది,తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు వివరాలను నార్త్ జోన్ డీసీసీ సాధన రష్మీ పెరుమాల్, హైదరాబాద్ జిల్లావైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటితో కలిసి సికింద్రాబాద్‌లోని తన కార్యాలయంలో ఆదివారం వెల్లడించారు.గతేడాది ఆగస్టులో ఐవీపీ కోసం సికింద్రాబాద్ లోని సృష్టి ఫెర్టిలిటి సెంటర్ నిర్వహకులు డాక్టర్ నమ్రతను రాజస్థాన్ కు చెందిన దంపతులు గోవింద్ సింగ్, సోనియా సంప్రదించారు. టెస్టుల కోసం రూ.66 వేలు తీసుకొని సరోగసీకి వెళ్లమని డాక్టర్ వాళ్లకు సూచించారు. దంపతుల స్పెర్మ్, అండం తీసుకొని సరోగసి చేస్తామన్నారు. మొత్తం రూ. 30 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. రూ.15 లక్షలు నగదు, మరో రూ.15 లక్షలు చెక్కు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలోనే గతేడాది ఆగస్టులో రూ.5 లక్షలను నమ్రత బ్యాంక్ ఖాతాకు దంపతులు బదిలీ చేశారు.విశాఖలో టెస్టులు.సెప్టెంబర్ లో సృష్టి సెంటర్ నిర్వహకులు దంపతులను విశాఖకు పిలిపించారు. అక్కడ వారి నుంచి స్పెర్మ్, అండం సేకరించారు. ఈ క్రమంలోనే విడతల వారీగా నగదును బాధితులు డాక్టర్ నమ్రత ఖాతాలలో జమ చేస్తూ వచ్చారు. సెప్టెంబర్ నెలలో సరోగసీ విజయవంతంగా ప్రారంభించామని చెప్పి.. మరికొంత నగదు నమ్రత తీసుకున్నరు. ఈ ఏడాది మే నెలలో మొత్తం నగదును బాధితులు చెల్లించారు. ఒప్పందం ప్రకారం బాధితులు డీఎన్ ఏ పరీక్షలు చేయాలని కోరారు. ఇందుకు నమ్రత నిరాకరించారు. సరోగసీకి అంగీకరించిన మహిళ భర్త ఆదనంగా రూ.3.50 లక్షలు డిమాండ్ చేస్తున్నారని చెప్పడంతో.. రూ.2.50 లక్షలు బాధిత దంపతులు చెల్లించారు.సరోగసీ మోసం..డబ్బులు మొత్తం చెల్లించిన తర్వాత విశాఖ సృష్టి సెంటర్ ఇన్ చార్జీ కళ్యాణి శిశువు వద్దనుకున్న అస్సాంకు చెందిన గర్భవతి అయినా ఓ మహిళ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. పుట్టగానే తన బిడ్డను ఇస్తే రూ.90 వేలు ఇస్తామని చెప్పింది. దీంతో ఒప్పుకున్న గర్భవతి అయిన మహిళను ఢిల్లీ నుంచి ఫ్లైట్ లో విశాఖకు తీసుకు వచ్చారు. మహిళ మగ శిశువుకు జన్మనించింది. సరోగసీ ద్వారా మగ బిడ్డ పుట్టాడని రాజస్థాన్ దంపతులకు ఆ బిడ్డను అప్పగించారు. అనంతరం ఆ బిడ్డకు తమ పోలికలు లేకపోవడంతో.. ఢిల్లీలో శిశువుకు డీఎన్ ఏ పరీక్ష నిర్వహించగా,బిడ్డ తమది కాదని బాధిత దంపతులు గుర్తించారు.శిశువును అసలైన తల్లిదండ్రులకు ఇవ్వాలని తెలిపారు. ఈ క్రమంలో నమ్రత,..బాధితుల ఫోన్ నెంబర్లను బ్లాక్ చేశారు. దీంతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై బాధిత దందపుతులు గోపాలపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. శనివారం సృష్టి సెంటర్ లో డీసీసీ రష్మీ పెరుమాల్, డీఎంహెచ్ ఓ డాక్టర్ వెంకటీ, ఆర్డీవో రఘురామ్ లు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రెండు సంవత్సరాల సెంటర్ లావాదేవీలు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇది సరోగసి కాదు.. చైల్డ్ ట్రాఫికింగ్ .. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశామని..డాక్టర్ నమ్రతతోపాటుమరో ఏడుగురిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీసీసీ తెలిపారు.నిబంధనలు ఉల్లంఘున...సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వహకులు చాలా నిబంధనలు ఉల్లంఘించినట్లు హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ఆ ఆస్పత్రికి సరైన అనుమతులే లేవన్నారు. డాక్టర్ సిబ్బంది ఎవరు సరైన నిపుణులు కాదని, ఆసుపత్రి సర్టిఫికేట్స్ కు 2021లోనే గడువు తీరిందన్నారు. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా ఆసుపత్రిని నడుపుతున్నారు. దీనిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. అందుకే కోర్టును మూసి వేస్తున్నమని చెప్పిన నిర్వహకులు గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్నారని వెంకటి తెలిపారు.




# క్రిక్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా : మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి: 27 జూలై (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి పి అండ్ టీ కాలనీలో ఏర్పాటు చేసిన క్రిక్ బాక్స్ క్రికెట్ మైదానాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువకులు, విద్యార్థులు క్రికెట్ ఆడుకునేందుకు వీలైన స్థలం దొరకడం లేదని,అటువంటి వారి కోసమే వరంగల్ హైవేకు అతి సమీపంలో విశాలమైన ప్రాంగణంలో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ తమ క్రిక్ బాక్స్ క్రికెట్ మైదానాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ తెలిపారు. వ్యాపార దృక్పథంతో కాకుండా నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ క్రిక్ బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# సగర సంఘం జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

## ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్

పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక వనపర్తి జిల్లా బ్యూరో వనపర్తి జిల్లా 27జులై 2025 సగర సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్లో రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం చేసింది. వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షులుగా తిరుపతయ్య సాగర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రాయుడు, కోశాధికారిగా సత్యం సాగర్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని పెద్దమందడి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. వీరితోపాటు పెద్దమందడి మండల సాగర సంఘం అధ్యక్షులుగా దిండు చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పొలిటికల్ పవర్


# జ్యోతిబాపూలే గురుకులంలో కలుషిత ఆహారంతో వందమందికి పైగా అస్వస్థత

**జిల్లా జనరల్ ఆస్పత్రిలో విద్యార్థులకు చికిత్స**
**ఆందోళనతో పిల్లలను ఇంటి తోలుక పోతున్న తల్లిదండ్రులు**
**గురుకుల పాఠశాల బాట పట్టిన నేతలు**

పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో బాజ శేఖర్ మహబూబునగర్ జులై 27 నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలో మున్సిపాలిటీ పరిధిలో గల ఉయ్యాలవాడ గ్రామంలో ఉన్న జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం. శనివారం మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులకు అన్నం, కూరగాయలు, పప్పుతో పాటు పెరుగు ఇవ్వడం జరిగింది. వీటిని తిన్న తర్వాత సాయంత్రం స్నాక్స్ గా విద్యార్థులకు పకోడీ ఇవ్వడంతో వాటిని తిన్న తర్వాత రాత్రి 9 గంటల ప్రాంతంలో విద్యార్థులకు ఒక్కసారిగా వాంతులు విరేచనాలు తో పాటు చాలామంది విద్యార్థులు కడుపు నొప్పితో బాధపడుతున్నామని చెప్పడంతో రాత్రి విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయులు 108 అంబులెన్సులు హుటా హుటిన నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులకు ఇచ్చిన పెరుగు కాలం తీరిపోయిన పెరుగని, ఇట్టి పెరుగులో వంట మనుషులు తోడు వేయడంతో అది కలుషితంగా మారిందని విద్యార్థులు అంటున్నారు. ఇదే విషయాన్ని విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయులు కూడా ధ్రువీకరించడం జరిగింది. శనివారం రాత్రి మొదటగా కొంతమంది విద్యార్థులే అస్వస్థకు గురికాగా సమయం గడిచే కొద్దీ విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. రాత్రి సుమారు 70 మంది విద్యార్థుల వరకు ఆసుపత్రిలో చేర్పించగా వారందరికీ వైద్య సిబ్బంది వైద్యులు వైద్య చికిత్సలు అందించారు. ఆదివారం ఉదయం కోలుకున్న విద్యార్థులను తిరిగి గురుకుల పాఠశాలకు పంపించడం జరిగింది. ఆదివారం తెల్లవారే సరికి అస్వస్థతకు గురైన వారి సంఖ్య పెరుగుతూ 111వరకు పెరుగుతూ వచ్చింది. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆదివారం తెల్లారేసరికి దావా లంగా పట్టణ వ్యాప్తంగా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు, కుల, విద్యార్థి సంఘాల నాయకులు కార్యకర్తలతో ఆసుపత్రికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రుల సైతం గురుకుల పాఠశాలకు, మరికొందరు ఆసుపత్రికి చేరుకొని తమ పిల్లల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడం కనిపించింది. ముఖ్యంగా ఆసుపత్రి వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు అస్వస్థతకు గురైన విద్యార్థులను చూసి ఆందోళనకు గురయ్యారు. పిల్లల పరిస్థితి మంచిగానే ఉందని వైద్యులు చెప్పడంతో వారు కొంత శాంతించి కోలుకున్న వారిని తమ ఇంటి కి తోలుకొని పోతున్నట్లు తెలిపారు. ఆదివారం కావడంతో విద్యార్థులను చూసుకునేందుకు వివిధ ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులు ప్రతివారం వస్తూ ఉంటారు. ప్రతి వారం లాగానే ఈవారం కూడా వచ్చిన తల్లిదండ్రులకు ఈ ఘటన జరిగిన విషయం తెలుసుకొని కొంతమేర కలవరానికి గురై తమ పిల్లల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆందోళన చెందడం కనిపించింది. ఒకసారిగా పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాలకు వస్తున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు పాఠశాల లోపలికి వెళ్లకుండా ప్రధాన గేటు వద్దనే ఆపివేస్తూ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... ఈ గురుకుల పాఠశాలలో పరిశుభ్రత పాటించడం లేదని మరుగుదొడ్లు, స్నానాల గదులు, వంటశాలలో అపరిశుభ్రంగా ఉన్నాయని చూస్తేనే భయపడే పరిస్థితి ఉందని, భోజనం మంచిగా పెడుతున్న పరిసరాలు సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులు తరచుగా అస్వస్థతకు గురవుతున్నారని గతంలో అనేకమార్లు ప్రిన్సిపల్ దృష్టికి తేవడం జరిగిందని కానీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని వారు అన్నారు. ఇదే విషయాన్ని మా పిల్లలు అనేకమార్లు మా దృష్టికి తెచ్చినప్పటికీ మళ్లీ ప్రిన్సిపాల్ కు ఉపాధ్యాయులకు అడగవద్దంటూ వేడుకున్నారని మీరు వెళ్లిన తర్వాత మమ్ములను వేధిస్తారని, కొడతారని, తిడతారని అన్నారని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి వెంటనే వైద్యులతో మాట్లాడి విద్యార్థులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించడంతోపాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ లను అప్రమత్తం చేసి వైద్యులు వైద్య సిబ్బంది తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను బిజెపి నాయకులు పలువురు పరామర్శించి సంఘటన గురించి తెలుసుకున్నారు.

**గురుకుల పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్లు** స్థానిక జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లు హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకొని సంఘటన గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి మెరుగ్గానే ఉందని వైద్యులు తెలపగా గురుకుల పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ఆవరణలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సెలవు పై ఉండగా జిల్లా అధికారులు అప్రమత్తమై గురుకుల పాఠశాలకు చేరుకున్నారు.

**పరిస్థితిని స్వయంగా సమీక్షించిన ఎస్పీ** గురుకుల పాఠశాలలో నెలకొన్న పరిస్థితిని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా పరిశీలించారు. వందమందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురైనందున తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాస్ యాదవ్ ను ను ఆదేశించగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్లో ఎస్ఐలను సిబ్బందిని వెంటనే పిలిపించి గురుకుల పాఠశాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేశారు. బాలికల గురుకుల పాఠశాల కావడంతో మగవారు రావద్దు అంటూ పోలీసులు కొంతమందిని ప్రధాన గేటు వద్దనే ఆపివేసి మహిళలను మాత్రమే లోపలికి పంపించారు.








**గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు బృందం**నాగర్ కర్నూల్ బీసీ గురుకుల పాఠశాలలో నెలకొన్న ఘటన గురించి తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆదివారం మధ్యాహ్నం గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. గురుకుల పాఠశాల పరిసరాలను తరగతి గదులను వంటశాలను మరుగుదొడ్లను వారు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువు విద్యార్థులతో మాట్లాడి జరిగిన ఘటన గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తమను ఆదివారం ఉదయం పోలీసుల సహాయంతో బలవంతంగా అమ్మవడి వాహనంలో ఆస్పత్రి నుంచి గురుకుల పాఠశాలకు తోలుకొని వచ్చారని పలువురు విద్యార్థులు హరీష్ రావుతో అన్నారు.

**విద్యార్థులను ఇంటికి తోలుకొని పోతున్న తల్లిదండ్రులు** కలుషితహారంతో తీవ్రసస్థమైన పిల్లలను, ఇంత వారిని కూడా వారి తల్లిదండ్రులు తమ ఇండ్లకు తోలుకొని పోవడం కనిపించింది. ఆదివారం ఉదయం నుండే తల్లిదండ్రులు గురుకుల పాఠశాలకు చేరుకుని తమ పిల్లలను ఇంటి వద్దకు తోలుకొని పోయి మంచిగా కోరుకున్న తర్వాత తోలుకొని వస్తామంటూ చెప్పి తోలుకొని పోవడం కనిపించింది. ఆదివారం మధ్యాహ్నం నాటికి దాదాపుగా 150 మంది పిల్లలను వారి తల్లిదండ్రులు తోలుకొని పోయినట్లు తెలుస్తుంది.

# టీ బీజేపీ చీఫ్ అసత్యాలు మాట్లాడుతున్నారు. మంత్రి పొన్నం ఫైర్

**ఎరువుల గురించి తమ ప్రభుత్వంపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎరువులు వచ్చిన స్టాక్ ఎంత.. సరఫరా ఎంత రావాల్సిందో ముందు తెలుసుకోవాలని సూచించారు. రామచంద్రరావు వెంటనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే ప్రయత్నం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు**



పొలిటికల్ పవర్ తెలుగు దిన పత్రిక తెలంగాణ సిద్దిపేట జిల్లా: బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ ్రాతీుఎష్ట్రుుుతీ%) స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామచంద్రరావుకి గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయం, ఎరువులు ఎక్కడి నుంచి వస్తాయో సరిగా తెలియనట్లు ఉందని విమర్శించారు. మిగతా అన్నిరకాల విత్తనాలు, నీళ్లు, విద్యుత్ అన్ని రకాల వస్తువులు రాష్ట్రాలు ఇస్తాయని.. ఎరువుల తయారీ కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ నేతలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రానికి సరైన విధంగా ఎరువులు సరఫరా చేయమంటే చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వం ఎరువులు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తలేదని బీజేపీ నేతలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

దేశంలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ పట్ల కేంద్రప్రభుత్వం వివక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రామచంద్రరావు మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దగ్గర కూర్చొని తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయించాలని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్.

ైతుల దగ్గర తమకు రాజకీయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. యావత్ రైతాంగం ఎరువులు కావాలని డిమాండ్ చేస్తోందని.. కేంద్ర ప్రభుత్వాన్ని ఎరువులు సరిపడా సరఫరా చేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత కేంద్రమంత్రిని కలిశారని.. ఎరువులు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. బీజేపీ నాయకత్వానికి కనీసం దున్నపోతు మీద వాన పడ్డట్లుగా కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎరువులు దాచిపెడుతోందని రామచంద్రరావు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు మంత్రి పొన్నం ప్రభాకర్.కేంద్ర ప్రభుత్వం నుంచి ఎరువులు వచ్చిన స్టాక్ ఎంత.. సరఫరా ఎంత రావాల్సిందో ముందు తెలుసుకోవాలని సూచించారు. రామచంద్రరావు వెంటనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే ప్రయత్నం చేయాలని కోరారు. వ్యవసాయం, రైతులు, పల్లెలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు అంటే ఆయనకి తెలియదని.. హైదరాబాద్‌లో కూర్చొని ఏది పడితే అది మాట్లాడతానంటే నడవదని హెచ్చరించారు. రైతులు అర్థం చేసుకోవాలని.. ఎరువులు కేంద్రం పరిధిలో ఉంటాయని చెప్పుకొచ్చారు. అన్నదాతలను ఇబ్బంది పెట్టే విధంగా బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు సరిపడా ఎరువులు ఇవ్వాలని రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్

**తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందన్న కేటీఆర్**
**విలీనం చేసే ప్రసక్తే లేదని స్పష్టీకరణ**
**ఇది పసలేని వాదన అంటూ వ్యాఖ్యాలు**

తెలంగాణ ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని, తమ పార్టీని మరే ఇతర పార్టీలోనూ విలీనం చేసే ప్రశ్నే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ పై విధంగా స్పందించారు. బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు. రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు. స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు విలీనం అంశం తెరపైకి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరూ కలిసి వస్తే తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.



# కొమ్మల గ్రామంలో శివాజీ విగ్రహావిష్కరానికి విచ్చేసిన ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు

.

స్టీరింగ్ కమిటీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు,
రాష్ట్ర అధ్యక్షులు ఆర్. చలపతిరావు,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికల శ్రీనివాస్





సూర్యాపేట: 27 జూలై (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ ఈరోజు సూర్యాపేట జిల్లా కొమ్మల గ్రామంలో శివాజీ విగ్రహావిష్కరానికి అరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు హాజరై శివాజీ విగ్రహావిష్కరన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అధ్యక్షులు ఏసిక శంకర్ రావు, ఉపాధ్యక్షులు జెండా అంబయ్య, రాష్ట్ర యూత్ నాయకులు ఆముదాపురం శ్రీధర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తిప్పారం మల్లేశం, రాష్ట్ర నాయకులు ఇంగోలి భరత్ కుమార్, జిల్లా అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసిలు,సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, కుల బంధువులు,అక్క చెల్లెలు, అన్నదమ్ములు అందరూ పాల్గొని చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.


# మేడిపల్లి శ్రీ సాయి నగర్ (ఈస్ట్ )కాలనీ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా కృష్ణ కాంత్,**
**ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్,**
**కోశాధికారి యాకుబ్ రెడ్డి**

మేడిపల్లి: 27 జూలై (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాలనీ( ఈస్ట్ )నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గ ఏర్పాటు కోసం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా అధ్యక్షుడిగా కృష్ణకాంత్ ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్ గౌడ్ కోశాధికారిగా యాకుబ్ రెడ్డి సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కోటేశ్వరరావు, మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఉపాధ్యక్ష పదవి కోసం జహంగీర్, స్వామి నాయక్ పోటీ పడగా ఇద్దరి మధ్య ఓటింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో స్వామి నాయక్ 82 వరకు జహంగీర్ కు 15 ఓట్లు వచ్చాయని స్వామి నాయక్ 67 ఓట్ల తేడాతో గెలుపొందారని ఎన్నికల అధికారులు తెలిపారు. నూతన కమిటీ ప్రతినిధులకు నియామక పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నూతన ప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షులు కృష్ణకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వానికి కాలనీకి వారధిగా ఉంటూ మన కాలనీ అభివృదే లక్ష్యంగా పనిచేస్తూ అందరి సలహాలు, సూచనలు మేరకు మన కాలనీ పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో ఆదర్శవంత కాలనీగా తీర్చిదిద్దుతానని, ప్రతినెల కాలనీ మీటింగు నిర్వహిస్తానని, కాలనీ సమస్యలు నా దృష్టికి తీసుకు రావాల్సిందిగా కోరుతున్నాను. ఈ నూతన కార్యవర్గ కమిటీకి రెండు సంవత్సరాలు కాలపరిమితి ఉంటుంది. ఈ కమిటీ నిర్మాణానికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరకి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.








## ప్రతిపక్షం పరామర్శించేందుకు వెళ్తుంటే ఎందుకంత భయం.

# సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు



నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు గురైన విద్యార్థులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్ రావు పరామర్శించారు. నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు గురైన విద్యార్థులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురుకుల హాస్టల్‌కు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతిపక్షం పరామర్శించేందుకు వెళ్తుంటే ఎందుకంత భయమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఆనాడు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల విద్యార్థిని మృతదేహాన్ని నిర్బంధాల మధ్య హైదరాబాద్ నుంచి తరలించారని తెలిపారు. నేడు ఫుడ్ పాయిజన్ అయి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల విద్యార్థులను దొంగచాటుగా పోలీసుల బందోబస్తు మధ్య తరలిస్తున్నారని మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులకు పట్టెడన్నం కూడా పెట్టలేని దిక్కుమాలిన రేవంత్ సర్కారు.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి దుర్మార్గపు ఆలోచనలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు.

# సుపరిపాలనకు తొలి అడుగు..

# మంత్రి నిమ్మల రామానాయుడు జగన్‌పై విమర్శలు

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో జరిగిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండే అర్హత లేదని, ఆయన హయాంలో రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగలేదని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా నిరంతరం కృషి చేస్తోందని నిమ్మల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో సుపరిపాలనకు ఒక సంకేతంగా నిలిచింది. మంత్రి నిమ్మల రామానాయుడు మాజీ సీఎం జగన్ హయాంపై నిప్పులు చెరిగారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ కాలేదని, విద్యా రంగం తీవ్రంగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలు రాష్ట్ర ప్రగతిని దెబ్బతీశాయని, అవినీతి, అసమర్థతలతో ప్రజలు విసిగిపోయారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ పరిస్థితులను సవరించేందుకు, అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని నిమ్మల వెల్లడించారు. ప్రజలు ఎవరి పాలనను కోరుకుంటున్నారనేది స్పష్టంగా తేల్చుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసకర విధానాలకు విరుద్ధంగా, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శక, బాధ్యతాయుత పాలనను అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు, ప్రజలు కూడా ఈ అభిప్రాయాలను సమర్థించారు.

'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తమ విధానాలను, లక్ష్యాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. గత పాలనలోని లోపాలను సరిదిద్ది, ప్రజలకు మెరుగైన భవిష్యత్తును అందించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో సుపరిపాలనకు బీజం వేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది, అదే సమయంలో రాజకీయ చర్చలకు కూడా ఆజ్యం పోసింది.



మనసు బాధపడేలా ఎవరైనా
మాట్లాడితే వారికి మౌనమే
మంచి సమాధానం
ఎందుకంటే మనకంటే మంచి
సమాధానం కాలమే చెప్తుంది

# నితీశ్ సన్ రైజర్స్ ను వదిలేస్తున్నాడంటూ వార్తలు



స్టార్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీని వీడుతున్నాడంటూ వార్తలు గుప్పుమన్నాయి. 2026 ఐపీఎల్ సీజన్‌కు ముందు అతను ఎస్‌ఆర్ హెచ్ కు గుడ్ బై చెప్పే అవకాశాలున్నాయని కొన్ని మీడియా నివేదికలు పేర్కొనగా, నితీశ్ కుమార్ రెడ్డి ఈ ఊహాగానాలను ఖండించాడు. దీనిపై అతడు సోషల్ మీడియా ద్వారా స్పందించాడు. తాను జట్టును వీడుతున్నానే వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశాడు. ఇలాంటి వదంతులను నమ్మవద్దని అభిమానులకు సూచించాడు. ఈ మేరకు నితీశ్ కుమార్ రెడ్డి ఎక్స్ లో పోస్ట్ చేశాడు. "నేను గందరగోళానికి దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తాను, కానీ కొన్ని విషయాలకు స్పష్టత అవసరం. ఎస్‌ఆర్ హెచ్ జట్టుతో నా అనుబంధం నమ్మకం, గౌరవం మరియు సంవత్సరాల భాగస్వామ్య అభిరుచిపై నిర్మితమైంది. నేను ఎల్లప్పుడూ ఈ జట్టుకు అండగా ఉంటాను" అని స్పష్టం చేశాడు. నితీశ్ రెడ్డి ఐపీఎల్-2024 సీజన్‌లో ఎస్‌ఆర్ హెచ్ తరపున అద్భుతమైన ప్రదర్శన కనబరిచి 303 పరుగులు చేశాడు. అయితే, 2025 సీజన్‌లో గాయం కారణంగా అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. కేవలం 182 పరుగులు మాత్రమే చేశాడు. జట్టులో తన పాత్రపై అసంతృప్తిగా ఉన్నాడనే నివేదికలు కూడా వెలువడ్డాయి, ముఖ్యంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందికి పంపడం నితీశ్ కు నచ్చలేదని ప్రచారం జరిగింది. కాగా, నితీశ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం గాయంతో బాధపడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో మోకాలి గాయం కారణంగా అతను టెస్ట్ సిరీస్ నుండి వైదొలిగాడు. దానికి తోడు ఓ న్యాయపరమైన వివాదం కూడా చుట్టుముట్టింది. టాలెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'స్క్వేర్ ది వన్' ఐదు కోట్ల రూపాయల బకాయిల కోసం నితీశ్ కుమార్ రెడ్డిపై కేసు వేయడంతో అతను న్యాయపరమైన చిక్కులను కూడా ఎదుర్కొంటున్నాడు. ఈ కేసు సోమవారం ఢిల్లీ హైకోర్టులో విచారణకు రానుంది.

# ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో టీమిండియా వైఫల్యం.. గంభీర్‌పై గవాస్కర్ విమర్శలు

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు ఘోర పరాజయం చవిచూసిన నేపథ్యంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సిరీస్‌లో జట్టు పేలవ ప్రదర్శనకు గంభీర్‌నే బాధ్యుడిగా పేర్కొన్న గవాస్కర్, భారత క్రికెట్ చరిత్రలో ఇలాంటి దారుణ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని అన్నారు. గంభీర్ తన సొంత సిబ్బందిని ఎంపిక చేసుకోవడం, బీసీసీఐ నుంచి తనకు కావాల్సిన అన్ని సౌకర్యాలను పొందడం ద్వారా జట్టు నిర్వహణలో అతని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని గవాస్కర్ వ్యాఖ్యానించారు.

గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత, అతను కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) సిబ్బందిని తనతో భారత జట్టులోకి తీసుకొచ్చినట్లు గవాస్కర్ ఆరోపించారు. ఇది జట్టు యొక్క సాంప్రదాయ నిర్వహణ విధానంలో మార్పులకు దారితీసిందని, ఇది ఆటగాళ్ల మధ్య సమన్వయ లోపానికి కారణమై ఉండవచ్చని అతను సూచించారు. అంతేకాక, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్ల రిటైర్మెంట్ నిర్ణయాల వెనుక గంభీర్ పాత్ర ఉందన్న ఊహాగానాలు కూడా ఉన్నాయని గవాస్కర్ పేర్కొన్నారు. ఈ నిర్ణయాలు జట్టు యొక్క సమతుల్యతను దెబ్బతీసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గవాస్కర్ మరో ఆసక్తికర అంశాన్ని కూడా లేవనెత్తారు. గంభీర్, జట్టు కెప్టెన్ కంటే తన వద్ద ఎక్కువ అధికారం ఉండాలని కోరుకుంటున్నాడని, ఇది జట్టు లోపల అసమ్మతికి కారణమై ఉండవచ్చని అన్నారు. ఈ విమర్శలు గంభీర్ కోచింగ్ శైలిపై, అతని నిర్వహణా విధానంపై సందేహాలను రేకెత్తిస్తున్నాయి. భారత జట్టు ఈ సిరీస్‌లో చూపిన బలహీనమైన బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనలు గంభీర్ ఎంపికలు, వ్యూహాలపై ప్రశ్నలను లేవనెత్తాయి. అభిమానులు, విశ్లేషకులు ఇప్పుడు బీసీసీఐ ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ వివాదం భారత క్రికెట్‌లో కొత్త చర్చకు తెరలేపింది. గంభీర్ నాయకత్వంలో జట్టు భవిష్యత్తు ఎలా ఉంటుంది, బీసీసీఐ ఈ విమర్శలను ఎలా స్వీకరిస్తుంది అనేది రాబోయే రోజుల్లో కీలకంగా మారనుంది. టీమిండియా ఈ పరాజయం నుంచి తేరుకుని, రాబోయే సిరీస్‌లలో మెరుగైన ప్రదర్శన చేయాలంటే, గంభీర్ తన వ్యూహాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సిరీస్ వైఫల్యం గంభీర్ కోచింగ్ పదవీకాలంలో ఒక మచ్చగా మిగిలిపోయే అవకాశం ఉంది, మరియు ఈ విమర్శలను అతను ఎలా ఎదుర్కొంటాడనేది ఆసక్తికరంగా ఉండనుంది.





# టెస్ట్ క్రికెట్.. సాంకేతికత, సహనం, సంకల్పం యొక్క గొప్ప వేదిక

టెస్ట్ క్రికెట్ ఎందుకు గొప్పదనే ప్రశ్నకు సమాధానం దాని సాంకేతికత, సహనం, ఆటగాళ్ల సంకల్పంలో దాగి ఉంది. ఈ ఫార్మాట్‌లో ఆటగాళ్లు తమ నైపుణ్యాన్ని, మానసిక దృఢత్వాన్ని పరీక్షించుకునే అవకాశం పొందుతారు. ఒక ఇన్నింగ్స్‌లో విఫలమైనా, రెండో ఇన్నింగ్స్‌లో మళ్లీ తమ సత్తా చాటే అవకాశం టెస్ట్ క్రికెట్‌లోనే సాధ్యం. ఈ ఫార్మాట్ కేవలం ఆట కాదు, ఆటగాళ్ల సహనాన్ని, వ్యూహాత్మక ఆలోచనను పరీక్షించే ఒక యుద్ధం. ఈ లక్షణాలే టెస్ట్ క్రికెట్‌ను అనన్యమైన, ఆకర్షణీయమైన ఫార్మాట్‌గా నిలబెడుతున్నాయి.

టీ20, వన్డే ఫార్మాట్‌లు వేగవంతమైన, వినోదాత్మక క్రికెట్‌ను అందిస్తున్నప్పటికీ, టెస్ట్ క్రికెట్‌కు ఉన్న ప్రత్యేకత ఏమాత్రం తగ్గలేదు. ఓ మ్యాచ్‌ను పట్టుదలతో కాపాడుకోవడం లేదా ఓటమి అంచుల్లో ఉన్న ఆటను గెలుపు దిశగా మలచడం టెస్ట్ క్రికెట్‌లోనే సాధ్యం. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఫార్మాట్‌లో ఆటగాళ్లు వాతావరణం, పిచ్ పరిస్థితులు, ప్రత్యర్థి జట్టు వ్యూహాలను ఎదుర్కొంటూ తమ ఆటతీరును సర్దుబాటు చేసుకోవాలి. ఈ సవాళ్లు టెస్ట్ క్రికెట్‌ను అభిమానులకు ఒక ప్రత్యేక అనుభవంగా మార్చాయి, టీ20 యుగంలోనూ దీని ఆకర్షణ తగ్గకుండా చూశాయి.

ప్రస్తుతం భారత్, ఇంగ్లండ్ జట్లు ఒక ఆసక్తికరమైన టెస్ట్ సిరీస్‌లో తలపడుతున్నాయి. ఈ సిరీస్ టెస్ట్ క్రికెట్ యొక్క ఉత్కంఠ, నాటకీయతలను మరోసారి రుచి చూపిస్తోంది. రెండు జట్ల ఆటగాళ్లూ తమ సాంకేతిక నైపుణ్యాలను, మానసిక దృఢత్వాన్ని ప్రదర్శిస్తూ అభిమానులను అలరిస్తున్నారు. ఈ సిరీస్‌లో భారత జట్టు ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్తుంది, ఇంగ్లండ్ జట్టు ఎలాంటి సవాళ్లను విసురుతుందనేది ఆసక్తికరంగా ఉంది. టెస్ట్ క్రికెట్‌లోని ఈ ఉత్తేజం, పోటీతత్వం అభిమానులను ఇప్పటికీ ఆకర్షిస్తూనే ఉన్నాయి.

టెస్ట్ క్రికెట్ ఒక క్రీడ కంటే ఎక్కువ. ఇది ఆటగాళ్ల సహనం, వ్యూహం, నైపుణ్యం, జట్టు సమన్వయాన్ని పరీక్షించే ఒక గొప్ప వేదిక. టీ20 లాంటి వేగవంతమైన ఫార్మాట్‌లు ఎంత ప్రజాదరణ పొందినా, టెస్ట్ క్రికెట్ యొక్క లోతైన అనుభవం, దాని చారిత్రక విలువ ఎప్పటికీ అమరత్వం పొందుతాయి. భారత్-ఇంగ్లండ్ సిరీస్ వంటి పోటీలు ఈ ఫార్మాట్ యొక్క ఔన్నత్యాన్ని మరోసారి గుర్తు చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సిరీస్ టెస్ట్ క్రికెట్ యొక్క గొప్పతనాన్ని మరింత స్పష్టం చేస్తుందనడంలో సందేహం లేదు.



# శుభ్‌మన్ గిల్ సెంచరీల వీరంగం.. టెస్టు కెప్టెన్‌గా అరుదైన రికార్డు

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అసాధారణ ఘనత సాధించాడు. 228 బంతుల్లో 12 ఫోర్లతో నాలుగో సెంచరీని నమోదు చేసిన గిల్, భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన కెప్టెన్‌గా లెజెండరీ ఆటగాళ్ల సరసన నిలిచాడు. డాన్ బ్రాడ్‌మన్ (4) మరియు సునీల్ గవాస్కర్ (4) తర్వాత ఒకే టెస్టు సిరీస్‌లో నాలుగు సెంచరీలు సాధించిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డు సృష్టించాడు. ఈ ఘనత ద్వారా యువ నాయకుడిగా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకున్నాడు. గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. అతని నిలకడైన బ్యాటింగ్, సమయోచిత నిర్ణయాలు జట్టును ముందుండి నడిపిస్తున్నాయి. ఈ సెంచరీలు కేవలం వ్యక్తిగత విజయాలుగానే కాకుండా, జట్టు యొక్క విజయాలకు బలమైన పునాదిగా నిలిచాయి. గిల్ యొక్క ఈ ప్రదర్శన ఇంగ్లండ్ బౌలర్లను చిత్తు చేస్తూ, భారత అభిమానుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. ఈ సిరీస్‌లో అతని బ్యాటింగ్ శైలి, ఓపిక, మరియు దూకుడు అతన్ని ఆధునిక క్రికెట్‌లో ప్రముఖ ఆటగాడిగా నిలిపాయి. ఒకే సిరీస్‌లో నాలుగు సెంచరీలు సాధించడం అనేది కెప్టెన్‌గా గిల్ యొక్క మానసిక దృఢత్వానికి, నైపుణ్యానికి నిదర్శనం. బ్రాడ్‌మన్, గవాస్కర్ వంటి దిగ్గజాల సరసన చేరడం ద్వారా, గిల్ తన కెరీర్‌లో కీలకమైన మైలురాయిని అధిగమించాడు. ఈ రికార్డు అతని నాయకత్వ ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యాన్ని, బ్యాట్స్‌మన్‌గా అతని స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తుంది. కెప్టెన్సీ బాధ్యతలతో పాటు, బ్యాటింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబరచడం గిల్‌ను భవిష్యత్‌లో గొప్ప నాయకుడిగా మార్చే సూచనగా కనిపిస్తోంది.

ఈ సిరీస్‌లో గిల్ యొక్క ప్రదర్శన భారత క్రికెట్ భవిష్యత్తుకు ఒక శుభసూచనగా నిలుస్తోంది. యువ ఆటగాళ్లలో అతను ఒక రోల్ మోడల్‌గా ఉద్భవిస్తున్నాడు, మరియు అతని నాయకత్వంలో టీమిండియా మరిన్ని విజయాలను అందుకునే అవకాశం ఉంది. ఈ టెస్టు సిరీస్ ముగిసే సమయానికి గిల్ మరిన్ని రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. శుభ్‌మన్ గిల్ యొక్క ఈ సెంచరీల పరంపర కేవలం అతని వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, భారత క్రికెట్‌లో కొత్త అధ్యాయానికి నాంది కూడా.



# టీమిండియాకు బిగ్ షాక్.. శుభ్‌మన్ గిల్ ఔట్

మాంచెస్టర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్‌కు బిగ్ షాక్ తగిలింది. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103) పరుగులకు ఔట్ అయ్యారు. జోఫ్రా ఆర్చర్ వేసిన 87.4 ఓవర్‌కు వికెట్ కీపర్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో 222 పరుగుల వద్ద భారత్ నాలుగో వికెట్ కోల్పోయింది. గిల్, సుందర్ 34 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. 88 ఓవర్లకు %×చీణ% స్కోరు 222/4. క్రీజులో జడేజా (0), సుందర్ (20) పరుగులతో ఉన్నారు.




పొలిటికల్ పవర్



# తిరుపతిలో కింగ్డమ్ ట్రైలర్ లాంచ్... చిత్తూరు యాసలో అదరగొట్టిన విజయ్ దేవరకొండ!

తిరుపతి వెంకన్న సామి కరుణిస్తే టాప్‌లోకి వచ్చేస్తానన్న విజయ్ దేవరకొండతిరుపతిలో జరిగిన కింగ్డమ్ మూవీ ట్రైలర్ విడుదల వేడుక

ఈ నెల 31న విడుదల కానున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ కింగ్డమ్ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ రాయలసీమ యాసలో మాట్లాడి అభిమానులను అలరించారు. విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'కింగ్డమ్' ఈ నెల 31వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా తిరుపతిలో నిన్న ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ రాయలసీమ యాసలో మాట్లాడుతూ.. " ఏమి ఎట్లాఉండారు అందరూ..బాగున్నారా..బాగుండాలి..అందరూ బాగుండాలి..అందరం బాగుండాలి..ఈ తూరి నేరుగా మీకాడికే వచ్చినాము..మీ అందరినీ కలిసినాము..ట్రైలర్ లేట్ అయినది. అయినా మీ అందరితో పాటు ట్రైలర్ చూసినాము.. మీ అరుపులు కేకలు వింటుంటే ..శానా అంటే శానా సంతోషంగా అనిపిస్తోంది అబ్బా.. మీ అందరికీ ఓ మాట సెప్పాల. నేను ఏనాడు ఈ మాట బయటకు సెప్పిందే లే. గత ఏడాది నుంచి 'కింగ్డమ్' మూవీ గురించి ఆలోచిస్తుంటే నా తలకాయలో ఒక్కటే తిరుగుతాంది. నా మనసులో గట్టిగా ఒకటే అనిపిస్తోంది. మన తిరుపతి ఏడు కొండల వెంకన్నస్వామి కానీ, ఈ ఒక్కసారి నా పక్కన ఉండి నడిపించినాడో.. చాలా పెద్దోడినై పూడుస్తా సామి.. పోయి టాప్‌లో కూర్చొంటా. ఎందుకంటే ప్రతిసార్లా పారం పెట్టి గట్టిగా పని చేసినా. ఈసారి సినిమాను బాగా చూసుకునేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, పాలెగాడు అనిరుధ్, ఎడిటర్ నవీన్ నూలి ఉన్నారు. వారితో పాటు నిర్మాత నాగవంశీ ఇంటర్వ్యూలు సంపినాడులే. కొత్త పాత భాగశ్రీ బాగా పని చేసింది. ఇంకా చాలా మంది పని చేస్తా ఉన్నారు. ఇక మిగిలింది రెండే. ఆ వెంకన్న స్వామి దయ. మీ అందరి ఆశీస్సులు. ఈ రెండు నాతో పాటు ఉంటే, ఎవరూ మనల్ని ఆపలేరు. నాలుగు రోజుల్లో మిమ్మల్ని అందరినీ థియేటర్స్‌లో కలుస్తా" అని అన్నారు. తమ ప్రాంత, రాయలసీమ యాసలో విజయ్ దేవరకొండ మాట్లాడటంతో అభిమానులు ఉప్పొంగి కేరింతలు కొట్టారు.




# 'కింగ్డమ్' ట్రైలర్.. విజయ్ దేవరకొండ మాస్ ట్రీట్



విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్డమ్' తిరుపతిలో జరిగిన ఈవెంట్‌లో మూవీ ట్రైలర్‌ను విడుదల చేసిన మేకర్స్

ప్రేక్షకులను ఆకట్టుకునేలా విజయ్ చేసిన యాక్షన్, చెప్పిన డైలాగ్స్ ఇంటెన్స్ పర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్న రౌడీ బాయ్

ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. తిరుపతిలో జరిగిన ఈవెంట్‌లో ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం యాక్షన్ మోడ్‌లో కనిపించింది. విజయ్ దేవరకొండ నుంచి ఇలాంటి ఇంటెన్స్ పర్ఫార్మెన్స్ గతకొంత కాలంగా మిస్ అవుతున్న ఫ్యాన్స్‌కు ఇది మాస్ ట్రీట్ అని చెప్పొచ్చు. ట్రైలర్‌లో విజయ్ చేసిన యాక్షన్, చెప్పిన డైలాగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఆయన మేకోవర్ కూడా కొత్తగా ఉంది. మరోవైపు, యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ కూడా తన సంగీతంతో ఈ ట్రైలర్‌ను ఎక్కడికో తీసుకెళ్లారు. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో విజయ్ సరసన హీరోయిన్‌గా భాగ్యశ్రీ నటిస్తుండగా... సత్యదేవ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ నెల 31న మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సూపర్ స్టార్ రజనీకాంత్ త్వరలో విడుదల కానున్న 'కూలీ' తో ప్రేక్షకులని అలరించటానికి సిద్ధమవుతున్నారు.

.

ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి భారీ స్పందన లభిస్తుంది. తాజాగా ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా 2 గంటల 50 నిమిషాల రన్ టైమ్ ని కలిగి ఉన్నట్లు సమాచారం. ఈ చిత్ర నిర్మాణాన్ని కళానిధి మారన్ తన సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సంగీత స్కోర్‌ను ప్రఖ్యాత అనిరుధ్ రవిచందర్ స్వరపరిచారు. ఈ చిత్రంలో హాట్ బ్యూటీ శృతి హస్సన్ మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ సినిమాలో అమిర్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. సౌబిన్ షాహిర్, నాగార్జున, సత్య రాజ్, మహేంద్రన్, రెబా మోనికా జాన్ మరియు కిషోర్ కుమార్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్టు 14, 2025న పెద్ద స్క్రీన్‌లను తాకనుంది.



# నాకు ప్రాణ హాని ఉందంటూ నటి తనుశ్రీ దత్తా సంచలన వ్యాఖ్యలు



గత కొన్నేళ్లుగా అధ్యాత్మిక జీవనశైలికి అలవాటుపడ్డానన్న తనుశ్రీ దత్తాసుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాదిరిగానే తన ప్రాణం కూడా ప్రమాదంలో ఉందన్న తనుశ్రీ దత్తాబాలీవుడ్ మాఫియా ముఠా చాలా పెద్దదని వ్యాఖ్య భారతదేశంలో మీటూ ఉద్యమానికి నాంది పలికిన బాలీవుడ్ నటి తనుశ్రీ దత్తా, గత ఆరేళ్లుగా తన సొంత ఇంట్లోనే వేధింపులకు గురవుతున్నానంటూ చేసిన వ్యాఖ్యలు ఇటీవల వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది.జరిగిన వేధింపుల గురించి వీడియో వైరల్ అయినప్పటి నుంచి ఇంటర్వ్యూల కోసం చాలా మంది ఫోన్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. గత కొన్నేళ్లుగా తాను ఆధ్యాత్మిక జీవనశైలికి అలవాటుపడ్డానని, అందుకే ఎక్కువగా మీడియా ముందుకు రావడం లేదని తెలిపింది. తన ఆరోగ్యం బాగోలేకపోయినా కొన్ని రోజుల నుంచి వరుసగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటూనే ఉన్నానని, తాను అందరితోనూ మాట్లాడతానని, కాకపోతే దానికి సమయం పడుతుందని పేర్కొంది. దయచేసి తనను ప్రశాంతంగా ఉండనివ్వాలని ఆమె విజ్ఞప్తి చేసింది.మరో మీడియాతో మాట్లాడుతూ బాలీవుడ్ మాఫియా ముఠా చాలా పెద్దదని, తనకు ముంబయిలో ప్రాణానికి ముప్పు ఉందని సంచలన వ్యాఖ్యలు చేసింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాదిరిగానే తన ప్రాణానికి కూడా ప్రమాదం ఉందని, అతని మాదిరిగానే తనను కూడా హత్య చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించింది. ప్రస్తుతం తనుశ్రీ దత్తా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తనుశ్రీ దత్తా 2018లో బాలీవుడ్ నటుడు నానా పటేకర్‌పై 'మీటూ' ఆరోపణలు చేసి దేశంలో ఈ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచింది. 2008లో 'హార్న్ ఓకే ప్లీజ్' సినిమా షూటింగ్ సమయంలో నానా పటేకర్ తనను అనుచితంగా స్పృశించారని, కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య, డైరెక్టర్ రాకేష్ సారంగ్, ప్రొడ్యూసర్ సమీ సిద్దిఖీలు ఈ విషయంలో సహకరించారని ఆమె తీవ్ర ఆరోపణలు చేసింది.అయితే, 2019లో ముంబయి పోలీసులు ఈ ఆరోపణలకు ఆధారాలు లేవని తేల్చి, నానా పటేకర్‌కు క్లీన్ చిట్ ఇచ్చారు. 2025 మార్చిలో ముంబై మేజిస్ట్రేట్ కోర్టు తనుశ్రీ ప్రొటెస్ట్ పిటిషన్‌ను కూడా తిరస్కరించింది. ఆరోపణలు 2008 నాటివి కావడంతో చట్టపరమైన గడువు ముగిసిందని పేర్కొంది.

# డైలాగ్ కింగ్ బర్త్ డే.. ఫస్ట్ లుక్ పోస్టర్ల సునామీ



%నటుడు సాయికుమాంఎరు తలచుకోగానే ముందు గుర్తుకు వచ్చేది ఆయన గంభీరమైన ఆకట్టుకునే వాచకం. ఆయన గళం నుండి జాలువారిన ప్రతి పదం ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసింది. అందుకే ఆయనకు అభిమానులు 'డైలాగ్ కింగ్' బిరుదు ఇచ్చి కొనియాడారు.1960 జూలై 27న జన్మించిన సాయికుమార్ కుటుంబం సినీ రంగంతో అనుబంధం కలిగి ఉంది. ఆయన తండ్రి పి.జె.శర్మ తెలుగు సినీ రంగంలో నటుడిగా గుర్తింపు పొందారు. తనకందిన పాత్రల్లో నటిస్తూ, అనేక మంది పరభాషా నటులకు డబ్బింగ్ చెప్పి ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించారు. అదే మార్గంలో సాయికుమార్ కూడా సాగడం విశేషం.తన కెరీర్ ప్రారంభంలోనే సాయికుమార్ డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాల్లో హీరోలకు, ఇతర పాత్రలకు సైతం తన స్వరాన్ని అందించారు. ఆ తర్వాత హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో హిట్ సినిమాలలో నటించి తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన శక్తివంతమైన డైలాగ్ డెలివరీ, భావప్రధానమైన నటన ఇప్పటికీ టాలీవుడ్‌లో అపూర్వం. అయితే.. ఆదివారం (జూలై 27)న సాయి కుమార్ జన్మదినం సందర్భంగా ఆయన నటించిన, నటిస్తోన్న సినిమాల నుంచి పోస్టర్లను మేకర్స్ ఆదివారం రిలీజ్ చేశారు.ముఖ్యంగా 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత మెగా హీరో సాయి దుర్గా తేజ్ (%ఝుఅ ణబతీస్త్రష్ఠు ుவయ%) చాలా గ్యాప్ తీసుకుని నటిస్తున్న చిత్రం సంబరాల ఏటి గట్టు (%ఝుఎఝుతీఝుశ్రీఝ్వేఅ +ఛ్బ ఝుతీఝుస్త్రవ%) చిత్రంలో ఆయన పోషించిన రాయప్ప లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు.అంతేగాక సాయి కుమార్ నటిస్తున్న మరో ఆరేడు చిత్రాల నుంచి సాయి కుమార్ బర్త్ డే స్పెషల్ పోస్టర్స్‌ను ఆయ చిత్ర బృందాలు రిలీజ్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాయి.%వాటిలో.. అల్లరి నరేశ్ 12 ఏ రైల్వే కాలనీ, కిరణ్ అబ్బవరం కే ర్యాంప్, నాగ అశ్విన్ బ్యాడ్ బాయ్ కార్తీక్, ధర్మస్థల నియోజక వర్గం, మయసభ వెబ్ సిరీస్, కన్నడ తెలుగు సినిమాలు చౌకీదార్, సత్య హరిశ్చంద్ర సినిమాల నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్లు రిలీజ్ చేశారు. ఇవేగాక సాయి కుమార్ ఇంకా తెలుగులో క్రిష్ కన్యాశు ల్కం, రాజా ది రాజా, ఇన్‌స్పెక్టర్ యుగంధర్ ఇవేగా తెలుగులో, కన్నగ భాషల్లో మరో రెండేసి సినిమాలు చేస్తూ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు.